వత్సరాది ప్రభృతి. ఆషాఢ బ ౧3 శుక్ర 20–7–1990 పర్యం గురునకు మిధునరాశి సంచారఫలము. రాజులకు కలహము. ప్రజలకు ఈతి బాధలు, శస్త్ర భయము. మేఘములు అపుడపుడు వర్షించినను ప్రజల కానందము కలుగును. కర్కాటకరాశి సంచారము తదారభ్య – అవత్సరము కలచు ఫలము. గొప్పలు పుష్కలముగా పాలనిచ్చును. మేఘములు చక్కగా వర్షించును. సస్యాభివృద్ధి. ద్విజులు

యాగములయందాసక్తి కలవారగుదురు. ప్రజలు బంధువులతో సుల్లాసముగ నుందురు ప్రభువులు విరోధము లేకుండగ నుందురు.

-: శుక్రచారముఫలం :-

ఆశ్వయుజ శు ౧౩ మంగళవారం 2-10-90 ఉత్తర ఫల్గునీ నక్షత్రమున మత్స్యమ మార్గమునందలి వృషభ వీధియందు తూర్పుదిశను అస్తమించెను. మధ్యమమార్గము మధ్యమఫలం వృషభ వీదియందు సస్యవినాశనము, చోర భయము కలుగును. మార్గశిర బ ౧ సోమవారం 3-12-90 జ్యేష్ఠానక్షత్రమున దక్షిణమార్గము నందలి మృగ వీధియందు పశ్చిమదిశను ఉదయించెను దక్షిణ మార్గము కష్టఫలము మృగవీధియందు చోరభయం, రోగభయం కల్గును.

-: శనిచార ఫలం :-

వత్సరాది లగా. జ్యేష్ఠ బ ౧౨ బుధవారం 20-6-90 వరకు శనికి మకరసంచారము అదిలగా మార్గశిర బ ౧౩ శుక్రవారం 14-12-90 వరకు వక్రగతిచే ధనుస్సునందు సంచారము అదిలగాయతు ఆవత్సరం మకరరాశియందు సంచారము. ధనూరాశి సంచారఫలము. ప్రభువులకు యుద్ధ భయము జనులకు రోగభయం. క్షుద్బాధ. శస్త్రబాధ చోరపీడ కలుగును మకరరాశి సంచారఫలము రాజులకు సంతోషము అర్ఘవృద్ధి శత్రుభయం. గొప్పవర్షము దశార్ణయవన దేశములకు పురోహితులకు, బ్రాహ్మణులకు, వైద్యులకు నష్టము. త్రిభసంచారము అధమఫలం కలుగును.

-: కూర్మచక్ర ఫలమ్ :-

ప్రాచ్య- మాలవ అవంతి. సైంధవ సౌరాష్ట్ర. తిగర్త మూర్జర మరుదాది వాయవ్య దేశముల కరిష్టము.

-: రాహుచార (గ్రహణమాస) ఫలము :-

శ్రావణ మాసమున గ్రహణం (రాహుదర్శనం) అగుటచే కాశ్మీర పులింద చీన యవన కురుక్షేత్ర గాంధార మధ్యదేశ కాంబోజ అశ్వగర్భజ దేశములకు, శారద ధాన్యములకు పీడ కల్గును ఈ దేశములను విడచిన దేశములందు సుభిక్షముగ నుండి భూమియందు సుఖశాంతులతో విరాజిల్లును

-: దేశారిష్ట యోగాః :-

1. వత్సరాది ప్రభృతి. చైత్ర బ ౨ గురు పర్యంతం కుజరాహ్వోస్సమాగమః
   ఫలం – అంగ వంగ కలింగ దేశములందు సస్యహాని. భూకంపం. రాజులకు యుద్ధం కలుగును
2. వత్సరాది ప్రభృతి. చైత్ర శు ౫ శని పర్యం మకరేకుజ శుక్ర శనయః
   ఫలం – యుద్ధ భయం
3. వత్సరాది ప్రభృతి. జ్యేష్ఠ బ ౧౨ గురుపర్యంశనేష్వే గురుః
   ఫలం – వింధ్యలంకల మధ్యన ప్రజానష్టము
4. వత్సరాది ప్రభృతి చైత్ర బ ౨ గురువారపర్యం కుజశన్యోరేకరాశిస్థితిః
   ఫలం – అయోధ్య లంకల మధ్యన ఆకలి శస్త్రముల వలన ప్రజాపీడ

5 వైశాఖ శు ౧౦ శుక్రప్రభృతి వైశాఖ బ ౭ గురుపర్యం బుధ శని గ్రహద్వయ వక్రం
   ఫలం రాజులకు యుద్ధభయం
6 జ్యేష్ఠ బ ౧౨ గురువారప్రభృతి ఆషాఢ బ ౧౩ శుక్రవారం పర్యంతం గురుశన్యోస్సమ సప్తకస్థితిః
   ఫలం 4వయో – చూడుడు
7 జ్యేష్ఠ బ ౧౨ గురు ప్ర మార్గశిర బ ౧౩ శుక్ర పర్యం ధనుషి మకరసంచార శనిరాహ్వోర్ద్విద్వాదశస్థితశ్చ –
ఫలం అంగ వంగ కాశ్మీర కలింగ గౌడ రాష్ట్రములకు పీడ ఆంధ్రదేశమున సస్యహాని చోరుంచొ సస్యాపహరణం
8 జ్యేష్ఠ బ ౧౨ గురు ప్ర ఆశ్వయుజ శు ౮ ఆదిపర్యం శనేర్మకరే వక్రం
   ఫలం గుర్రములు ఏనుగులు, మనుష్యులు గోవులు మూడవవంతు మిగులును
9 ఆషాఢ శు ౨ ఆది ప్ర ఆషాఢ శు ౧౫ ఆదిపర్యం మిథునేరవి బుధ గురవః
   ఫలం 2వ యోగంచూ
10 ఆషాఢ బ ౧౩ ఆది ప్ర శ్రావణ శు ౮ బుధపర్యం కర్కటేరవి బుధగురవః ఆదౌ ఇంద్రేణ సాకం చాతుర్గ్రహ కూటః
   ఫలం – సామంతరాజులకు యుద్ధ భయం
11. శ్రావణ శు ౧౫ సోమ ప్ర ఆశ్వయుజ శు ౩ శనిపర్యం ఇంద్రాది త్రితయే శనేర్వక్రం
   ఫలం అవంతి, యవన ప్రభువులకు పీడ
12 శ్రావణ బ ౨ బుధ ప్ర శ్రావణ బ ౧౧ గురుపర్య కర్కటే రవి గురు శుక్రాః
   ఫలం 2వ యోగం చూడుడు
13 భాద్రపద శు ౫ శని ప్ర భాద్రపద బ ౧౩ సోమ ప బుధ శనిగ్రహద్వయ వక్రం
   ఫలం 5వ యోగం చూడుడు
14 భాద్రపద శు ౧౨ ఆది ప్రభృ భాద్రపద బ ౧౨ ఆది పర్యం సింహేరవి బుధ శుక్రాః
   ఫలం 2వ యోగం చూడుడు
15 భాద్రపద బ ౮ బుధ ప్రభృ. పౌష బ 3 గురుపర్య కాల సర్పయోగః
   ఫలం – రాజులకు, రాష్ట్రములకు పీడ
15ఏ భాద్రపద బ ౧౪ ఆది ప్ర అవత్సరం కుజస్యంబాక్య దోషః
   ఫలం – రాజులకు, రాష్ట్రములకు హాని

16 ఆశ్వయుజ శు ౧౩ మంగప్రభృ. ఆశ్వయుజ ౧౪ బుధ పర్యం కన్యాయాం రవి బుధ శుక్రా ఆంతే చంద్రేణ సాకం చాతుర్గ్రహ కూటః
   ఫలం 10ఏ యోగం చూడుడు
17 కార్తిక శు ౨ శని ప్ర కార్తిక బ ౬ మంగపర్యం తులాయాం రవి బుధ శుక్రా ఆదౌ ఇంద్రేణసాకం చాతుర్గ్రహ కూటః
   ఫలం 10వ యోగం చూ
18 కార్తిక బ ౧౪ శుక్ర ప్ర మార్గశిర శు ౫ మంగపర్యం వృశ్చికే రవి బుధ శుక్రాం ఆదౌ చంద్రేణ సాకం చాతుర్గ్రహ కూటః
   ఫలం – 10వ యోగం చూడుడు

19. మార్గశిర శు ౧ 3 శుక్రప్రభృ. మార్గశిర బ ౧ 3 శుక్రపర్యంకుజ గురుగ్రహద్వయవక్రం
ఫలం 5 యోగం చూడు

20. మార్గశిర బ ౧ 3 శుక్రప్ర. ఆవత్సరం గురుశన్యోస్సమ సప్తకస్థితిః
వలం 4 యోగం చూడీడు

21. మార్గశిర బ ౧ 3 శుక్రలగా. పౌష బ ౧ మంపర్యం కుజ బుద గురు గ్రహత్రయ వక్రం వలం యుద్ధభయం. అనావృష్టి.

22. మార్గశిర బ ౧ ४ ఆది ప్రభృ పుష్య శు ౧౫ సోమవ దనుషి రవి బుద శుక్రాః పలం 2వ – యోగంచూ

23 పుష్య శు ౧ ४ సోమ ప్రభృ మాఘ శు ౮ గురుపర్యం మకరేరవి శుక్ర. శనయః ఎల 2వ యోగం చూ

24. మాఘ బ ౨ శుక్ర ప్రభృ. మాఘ బ ౧ 3 శని పర్యం మకరే రవి బుద. శనయః వలం 2వ యోగం చూడు

–: మౌ ఢ్యాది విచారః :–

ఆషాఢ శు ౮ శనివారం 30–6–1990 ప్రభృతి శ్రావణ శు ౭ శనివారం 28–7–1990 పర్యంతం గురు మౌ ఢ్యం.ఆశ్వయుజ శు౧ 3 మంగళవారం 2–10–1990 ప్రభృతి మార్గశిర బ ౧ సోమవారం 3–12–1990 పర్యంతం శుక్రమౌ ఢ్యం శేషా మాసాశ్శుద్ధాః.

–: సస్య విచారః :–

సర్వ సస్య సముదాయతః షోడశ సుబాగేషు ఆష్టౌ (అర్ధమితం) బాగాఃఫలంతి నాయక వశాద్విచారే పూర్వ సస్యాపేక్షయా ఉత్తర సస్యాణా మాదిక్యం ప్రజాయితే సస్యజాతకరీత్యా విచార్య మాణితు గ్రైష్మిక సస్యాపేక్షయా శరత్సస్యాణా మాదిక్యం ప్రజాయతే

–:కందాయ ఫలాని:–

అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	అర్ద్ర	పున	పుష్య	ఆశ్లే	మఘ	పూప	ఉప	హస్త	చిత్ర
1	4	7	2	5	0	3	6	1	4	7	2	5	0
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2
4	1	3	0	2	4	1	3	0	2	4	1	3	0

స్వాతి	విశా	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్రవ	దని	శత	పూబా	ఉబా	రేవ
3	6	1	4	7	2	5	0	3	6	1	4	7
0	1	2	0	1	2	0	1	2	0	1	2	0
2	4	1	3	0	2	4	1	3	0	2	4	1

పలం. విషమేష్వర్థ లాభస్స్యాత్సమేషు సమథాభవేత్ శూన్యేతు శూన్యమాప్నోతి కందాయపలమీ దృశం ఆదిశూన్యేభవేద్వ్యాధిర్మధ్య శూన్యే మహద్భయం అంత్యశూన్యేభవేద్మాన్నిస్త్రిశ శూన్యేన జీవతి

ఆదాయ వ్యయౌ

మేష వృశ్చికయోః అదా 8 వ్యయ 14
వృషభతులయోః ఆదా 2 వ్యయి 8
మిదున కన్యయోః అదా 5 వ్యయ 5
కర్కటకస్య ఆదా 14 వ్యయి 2

సింహస్య ఆదా 2 వ్యయ 4
దనుర్మీనయోః ఆదా 11 వ యి 5
మకర కుంభయోః అదా 14 వ్యయ 14
సర్వాదాయ 56 సర్వ వ్యయిం 62

రాజ పూజ్యావమానే

మేషస్యరా4 అవ 3
వృషభస్య రా 7 అవ 3
మిదునస్య రా 3 అవ 6
కర్కటకస్య రా 6 అవ 6

సింహస్య రా 2 అవ 2
కన్యాయాః రా 5 అవ 2
తులాయాః రా 1 అవ 5
వృశ్చికస్య రా 4 అవ 5

దనుషః రా 7 అవ 5
మకరస్య రా 3 అవ 1
కుంభస్య రా 6 అవ 1
మీనస్య రా 2 అవ 4

సంవత్సర ఫలం

అశ్వినీ పుష్యస్వాత్య బిజిద్ధాం అలంకార ప్రాప్తిః
భరణీ ఆశ్లేషా విశాఖ శ్రవణానాం రోగభయం
కృత్తికామఘా అనూరాధా దనిష్ఠానాం ఆయుర్వృద్ధిః
రోహిణి పూప, జ్యేష్ఠా, శతతారానాం ధనలాభః
మృగ, ఉప మూల పూబానాం మనస్తాపః
ఆర్ద్రా, హస్త, పూషా, ఉబానాం రాజపూజ్యం
పునర్వసు, చిత్ర, ఉషా, రేవతీనాం యుద్ధభయం

–:మకర సంక్రాంతి పురుష లక్షణమ్:–

శ్లో॥ అష్టకర్ణో విశాలాక్షో లంబ భ్రూర్దీర్ఘ నాసికః
అష్టబాహుశ్చతుర్వక్త్రస్సంక్రాంతి పురుషస్స్మృతః
శతయోజన మౌన్నత్యం విస్తీర్ణం ద్వాదశస్మృతం
ఏవం యావంహి విజ్ఞేయం సంక్రాంతి పురుషాకృతేః



అస్య పురుషస్య ద్వాంక్షనా మదేయం విటానామరిష్టం వందనోదకస్నానం ఆరోగ్యం యావనాక్షత (జొన్నలు) దాంబణం తద్వస్తు నాశనం కందా (బొంత) వస్త్రం తాపసారిష్టం కృష్ణా గరుగంధం జాజాణా

మరిష్యం- చంవకపుష్పం యశోవృద్ధిః, గ్రైలేయాభరణం, పావండ జనారిష్యం, పాషాణ పాత్రేగుండజో జనం ఆరోగ్యంభవతి, సుఖం వభవతి, మధుఫలం శుభం బవతి, శునక వాహనం, చతుష్పాజ్జం తునాశనం పాశాయుధం, రోగభయం, జీర్ణచ్ఛత్రం ప్రజానాం శుభం శూలదారణం కించిద్యుద్ధం, నైఋతి దిగ్గానం తద్దేశరిష్యం. అధో ముఖీ చేష్టా, ప్రజా వ్యాధిః ఊర్ధ్వస్థితో బవతి, రాజ్ఞాం శుభావహం

పక్షఫలం

శ్లో. కృష్ణపక్షేయదా పౌషే మకరస్థే దివాకరే
సువృష్టి క్షేమ మారోగ్యం బభూవుస్సర్వ సంపదః

తిద్యాది ఫలము, చతుర్దశి లయము, సోమవారము సుభిక్షం మూల నక్షత్రము వైశ్యహాని, వ్యాఘాతయోగం యుద్ధము, శకుని కరణం సస్యనాశనం- మిదున లగ్నము స్త్రీ పురుషుల కౌసంచము 13వ ముహూర్తము జగదానందవృద్ధి- అపరాహ్ణము విటులకు హాని- జ్యేష్ఠాది పంచక పంచమ మండలమున అనావృష్టి

శ్లో. సంక్రాంతి పురుషోత్పత్తి కాలేదానం స్వశక్తితః
ఫలం కాంస్యాది దాన్యాది దీయతే దోషనాశనం
ఫలానిమూ లాన్నజనం సువర్ణం గ్రామాంశుకాద్యం సతిలేక్షుగావః
దాన్యం ఖరాంశోర్మకర ప్రవేశ ఏతానిదానాని విశేషితాని

—:ఫలశ్రుతిః:—

శ్లో. యశ్శృణో తి మదుశుక్ల పక్షకోవర్షనాద సచివాదికం ఎలం
ప్రాప్నుయాద్దురిత ముక్త విగ్రహశ్చాయురర్థ మతులం యశస్సుఖం
కాలాను వరాగాదీనుక్త్వా పుణ్యాని కారయేద్వస్తు
తేషామంశం దశమం నియమె నాప్నోతి దైవజ్ఞః
ఆయుర్వృద్ధిం పుత్ర పౌత్రాభివృద్ధిం నిత్యారోగ్యం మగళం నిర్వపాపం
అచ్ఛిన్నానా ముత్సవానా మవాప్తిం యచ్ఛన్త్యే తే వత్సరాదిశ ముఖ్యాః

—:శుభముహూర్తములు:—

గమనిక .- "గురు శుక్ర బుదేందూనాం దినేషుసుభగా భవేత్ సూర్యార భౌమవారాణాందినేషుకులటా భవేత్. వారాః ప్రశస్తాశ్శుభఖే చరాణాం సూర్యార్కి వారౌ ఖలు మధ్యమౌతౌ త్యాజ్యస్సుతా భూమి సుతస్యవారాః" అనుప్రమాణములను అనుసరించి ఆది శనివారములకంటె సోమవారము ప్రశస్తమయినదని చెప్పబడినది మరియు దర్మసింధువునందు సోమ బుధ గురు శుక్రవారాః శుభాః అన్యే మధ్యమాః" అని చెప్పబడియున్నది అట్లే నిర్ణయ సింధువునందు సౌమశౌ రవివార వర్జితేపాతు పీడన విధిర్విధీయతే" అని చెప్పబడియున్నది ఇట్లు సోమవారము వివాహమునకు ప్రశస్తమయినదిగా చెప్పబడియుండగా కాలామృతమున 'సోమేసుఖ్య పమ అనుప మ ప్రచురణాది దోషము వలనగాని, వ్యాఖ్యాన కర్తల ప్రమాదము వలనగాని జరిగియుండవచ్చును

"సోమేసుపత్నీ ప్రదమ్ అని చెప్పబడినచో పైశ్లోకముంతో లేక వ్యాక్యముగును కావునె మా వంశమునందలి పూర్వీకులందఱు సోమవారమున వివాహమునకు ముహూర్తములను వ్రాసియున్నారు మేమును ఆ మార్గముననె నడుచుచున్నాము కావున లోకులు వివాహమునకు సోమవారము ప్రశస్తమైన వారముగా గ్రహించగలరని ఆశించుచున్నాము

1990 మార్చి – చైత్రమాసము

27 శు పా మంగ రేవ వత్సరాదత్వేన నవవస్త్రా భరణదారణ రాజదర్శన దీనాం మిదునం ౧౩ ౨ ప గం 11 17

28 విది బు అశ్వి నవవదూ ప్రవేశాదీనాంతులా ౭ ౧ రాగం 9 3

30 చవి శు రోహి వివాహ హలకర్మాదీనాం దనుః ౧౭ ౨ రాగం 1 3 షష్ఠ చంద్రః

, , , వివాహ హలకర్మాదీనాం కుంభ. ౨౬ 3 3 తెగం 4 51

ఏప్రియల్ 1 ఏక్న ఆది ఆర్ద్రా గర్భాదాన స్వతులా ౬ ౨౧ రాగం 8-47

2 అష్ట సోమ పున సంవవదూ ప్రవేశాదీనాంతులామతాం ౫ ౧౨ రాగం 8-43

4 దశ బుధ పుష్య అన్నప్రాగనోపనయన వాలకర్మాదీనాం మేషః ౨౬ ఉగం 7-44 ఎకలు ఎంధ

5 ఏకా గురు మఘ నవవధూ ప్రవేశాదీనాం కుంభ. ౨౫ 3 ౨ తెగం 4 28

7 త్రయో శని పూఫ వృషభో మతాం ౭ ౬ ౧ ప గం 8 59

9 చతు సోమ హస్త అన్నప్రాశన వివాహ హలకరాదీనాం మేషో రాజా 3 ౬ ౭ ఉగం 7 24 షష్ఠ చంద్రః

10 పూర్ణి మంగ చిత్రా వివాహ వాలకర్మాదీనాంకుంభః ౨౪ ౬ 3 తెగం 4 9

11 బ పా బుధ స్వాతి అన్నప్రాశనవాల కర్మాదినాం మేషః 3 3 ౧ ఉగం 7 16

, , ,, ,, వివాహస్యాప వృషో రాజా ౭ ౫ ప గం 8-44 షష్ఠ చంద

, , ,, , వివాహ వాలకర్మాదినాం కుంభో మతాం ౨౪ 3 ౨ తెగం 4 5

12 విది గురు స్వాతి అన్నప్రాశన కేశఖండనో పనయన హలకర్మాదినాం మేషః ౨౩ ఉగం 7 12

14 చవి శని జ్యేష్ఠ నవవధూ ప్రవేశాదీనాం మినః ౨౫ ౬ ౫ తెగం 4 35

15 పంచ ఆది మూల వివాహదీనాం వృశ్చికః ౬ ౧౫ రాగం 8-48

, , , వివాహ హలకర్మా దినాం మీనః ౨౫ ౩ ౪ తెగం 4 30 అనయోర్మాద్ర

16 షష్ఠ సోమ పూషా గర్భాదానస్య వృశ్చికః ౬ ౦ రాగం 8-44 షష్ఠ చంద్ర

1990 ఏప్రియల్ – వైశాఖమాసః

27 ప తి సుక్ర రోహి నవవధూ ప్రవేశాదీనాం వృశ్చిక ౧3 రా గం ౬-00
వివాహహలరా దీనాంమిన ౨౫ ౨౭ రా గం 3-42

29 పంచ ఆది ఆర్ద్రా ఆశ్వలాయనోపనయనస్య వృషభః ౪ ౫ ఉ గం 7-32
గర్భాదానస్య ఉనుర్మతాం ౧౧ ౬ ౦ రా గం 11 5 షష్ఠ చం
పున నవవధూ ప్రవే వాలకర్మాదీనాం మినః ౨౫ ౫ రా గం 3-34

30 షష్ఠ సోమ పున అన్నప్రాశనోపనయన కేశఖండనవాల కర్మాదినాం వృషభోమితాం ౨ 3 ౪ ఉ గం 7-28

,, ,, ,, గర్భాదానస్య వృశ్చికళ్నేం: 3 3 రా గం 7–48
మేయి 5 ఏకా శని ఉప వివాహాదీనాం మిథునం [illegible] గం 9–38 [illegible]
,, ,, ,, వివాహాదీనాం వృశ్చిక: [illegible] గం 7–29
6 ద్వాద ఆది హస్త వివాహగర్భాదానాదీనాం [illegible] 3 ౩ రా గం 10 37
,, ,, ,, నవవధూ ప్రవేశాదినాం మీనోరాజా [illegible] రా గం 3–7
7 త్రయో సోమ హస్త అన్నప్రాశన వివాహాదీనాం [illegible] గం 7–0
,, ,, ,, చిత్రా వివాహాదీనాంచను: [illegible] రా గ 10 32
12 బ విది శని మూల వివాహాదీనాం [illegible] రా గం 2–44
13 తది ఆది మూల వివాహాదీనాంధను: [illegible] రా గం 10 10 లగ్నం
18 అష్ట శు శత గర్భాదానాదీనాంధను: [illegible] 30 రా గం 9–30
,, ,, ,, నవవధూ ప్రవేశాదినాం మీన: [illegible] రా గం 2–20 [illegible]
20 దశ ఆది ఉభా వివాహాదీనాం మిథునంమతాం [illegible] ప గం 9–0 [illegible]

1990 మేయ్ – జ్యేష్ఠమాసః

27 శు తది ఆది పున నవవధూ ప్రవేశాదినాం కుంభో మతాం [illegible] రా గం 1–1
,, ,, ,, మేషోవిరహితా: [illegible] 3 తె గం 4–10
30 సప్త బు మను నవవధూ ప్రవేశాదినాం కుంభళ్నే: [illegible] రా గ 12 50
,, ,, ,, మేషో విరహిత: [illegible] రా గం 3–59
31 అష్ట గు పూష గర్భాదానస్య దమర్శతాం [illegible] 3 రా గం 9–0
జూన్ 1 నవ శు ఉప వివాహాదీనాం మేష: [illegible] రా గం 3–51 షష్ఠచంద్రః
4 ఏకా సోమ చిత్రా వివాహాదీనాం మిధునంమతాం [illegible] ప గం 8–0
6 త్రయో బుధ విశా దనూరహితం [illegible] రా గం 8–34
7 చతు గురు అనూ అన్నప్రాశన వివాహాదీనాం మిధునం [illegible] గం 7–49 షష్ఠచంద్రః
9 బ పా శని మూల వివాహాదీనాం మేష: [illegible] రా గం 3–20
13 పంచ బుధ దని వివాహాదీనాం మేషావను: [illegible] రా గం 3–6 ఏకార్గళః
14 షష్ఠి గురు శత గర్భాదానాదినాంచనుర్మతాం 3 [illegible] 3 రా గం 8–5 పష్ఠదోషః

1990 జూలై – ఆషాఢమాసః

11 బ తది బుధ దని సిమస్తాన్నప్రాశన డోలారోహణాదీనాం సింహః [illegible] ప గం 9–44

1990 జూలై – శ్రావణమాసః

26 శు పంచ గురు ఉప సిమంతాన్నప్రాశనాదీనాం సింహ: [illegible] 3 ౩ ప గం 8–45
30 అష్ట సోమ స్వాతీ సిమంతాన్నప్రాశనాదీనాం సింహ: [illegible] ప గం 8–30 తిదినందః
ఆగ 1 దశ బుధ అనూ అన్నప్రాశన నవగృహారంభ ప్రవేశాదీనాం సింహ: [illegible] 3 ప గం 8–21

2 [illegible] వివాహాదీనాం [illegible] 3 రా గం 9–22 [illegible]
10 [illegible] వివాహాదీనాం మిథునంమతాం [illegible] రా గం 8–1 [illegible]
[illegible] రా గం 12–45 [illegible]
11 [illegible] వివాహాదీనాం మిథునంమతాం [illegible] రా గం 8–48 లగ్నచంద్ర
12 [illegible] ఆది అశ్వి వివాహాదీనాం మిన [illegible] రా గం 8–43
15 [illegible] వివాహ [illegible] ప్రవేశాదీనాం [illegible] గం 7–25
[illegible] వివాహ [illegible] ప్రవేశాదీనాం మీనోమతాం [illegible] రా గం 8–31 ఏకార్గళ

1990 ఆగస్టు – భాద్రపదమాసః

23 [illegible] గురు [illegible] డోలారోహణాదీనాం కన్యా [illegible] గం 8–31
సెప్టెం 2 ద్వాద ఆది ఉభా సీమంతాన్నప్రాశనాదీనాం కన్యారాజా [illegible] గం 7–52 [illegible]

1990 సెప్టెంబరు – ఆశ్వయుజమాసః

20 శు [illegible] గురు [illegible] వివాహగర్భాదానాదీనాం మేష: [illegible] 3 ౦ రా గం 8–36 [illegible]
చిత్రా వివాహాదీనాం [illegible] 3 ౦ తె గం 5–1 [illegible]
21 [illegible] గర్భాదానాదీనాం మేషామతాం [illegible] రా గం 8–2
స్వాతి వివాహాదీనాం [illegible] తె గం 4–57
22 [illegible] స్వాతి గర్భాదానాదీనాం మేష [illegible] రా గం 8–28
29 [illegible] గం 2–33
* [illegible]

1990 డిశంబరు – పౌషమాసః

23 [illegible] సీమంతాన్నప్రాశనాదీనాం [illegible] గం 11–19 [illegible]
30 తయో ఆది రోహ సీమంతాన్నప్రాశనాదీనాం [illegible] గం 10 52
మీనోమతాం [illegible] 3 3 [illegible] గం 11–34

1991 జనవరి – మాఘమాసః

17 [illegible] పా గు శ్రవ వివాహాదీనాం కన్యామతాం [illegible] 3 [illegible] రా గం 10–30 [illegible]
18 విది శుక్ర దని అన్నప్రాశన కోశఖండనాక్షర స్వీకారోపనయన వివాహాదీనాం మీనామతాం [illegible] గం 10–19
నవవధూ ప్రవేశాదీనాం [illegible] తె గం 5–45
19 తది శని [illegible] గర్భాదానాదీనాం కన్యా [illegible] 3 రా గం 10–43
20 చవి ఆది ఉభా వివాహాదీనాం ధనుర్నే: [illegible] తె గం 5–37 ఏకార్గళ
21 పంచ సోమ ఉభా కోశఖండనోపనయన వివాహాదీనాంకుంభో వసు: [illegible] ప గం 9–26
22 షష్ఠి మంగ అశ్వి వివాహాదీనాంధను: [illegible] తె గం 5 30
23 సప్త బుధ అశ్వి అన్నప్రాశన వివాహాదీనాం కుంభోమతాం [illegible] ప గం 9–18
మీనోవిరహిత: [illegible] గం 10–0

26. ఏకా. శని. రోహి. అక్షర స్వీకారోపనయన వివాహ నవగృహారంభ ప్రవేశదేవతా ప్రతిష్ఠాదీనాం మీనః ౪.౫౭ ప. గం. 9–48 సగ్రహచంద్రః.

27. ద్వాద. ఆది. ఆర్ద్రా. గర్భాధానాదీనాం సింహామతాం ౬.౪౫ రా. గం. 8–36.
28. త్రయో. సోమ. ఆర్ద్రా కుంభో రహితః ౫.౫౨ ప. గం. 8–58.
,, ,, ,, ,, మీనశ్చేరః ౭.3౦ ప. గం. 9–40.
31. బ. పా. గురు. ఆశ్రే. వాపీ. కూప. తటాకారంభాదీనాం కుంభోవనః ౫.౨౪ ప. గం. 8–47. షష్ఠ సగ్రహ చంద్రః.

ఫిబ్ర 1. విది. శుక్ర. పూఫ. గర్భాధానస్య సింహః ౫.౪౭ రా. గం. 8–16.
2. చవి. శని. ఉఫ. ఉపనయన వివాహ నవగృహారంభాదీనాం మీనోవసుః ౬.౫౧ ప. గం. 9–20 షష్ఠచంద్రః.

,, ,, ,, ,, అన్నప్రాశనోపనయన వివాహాదీనాం మేషశ్చేరః ౧౨.౫౦ ప. గం. 11–47 అనయోర్మార్గలః.

3. పంచ. ఆది. హస్త. అన్నప్రాశన కేశఖండనాక్షర స్వీకారోపనయనవ గృహారంభాదీనాం మీనో మతాం ౬.౪౨ ప గం. 9-17

,, ,, ,, ,, వివాహ గర్భాధానాదీనాం సింహః ౫.౨౫ రాగం 8-8
,, ,, ,, ,, వివాహాదీనాం ధనుః ౨౬.౫౧ తె గం 4-42

4. షష్ఠి. సోమ. చిత్త. అన్నప్రాశన కేశ ఖండనాక్షర స్వీకారోపనయన నవగృహారంభాదీనాం మీనో బల ౬.33 ప గం. 9-12

,, ,, ,, ,, వివాహాదీనాం మేషః ౧౨.౪౦ పగం 11-39 షష్ఠ చంద్రః

7. అష్ట. గురు. అనూ. వివాహాదీనాం ధనుః ౨౬.౬ తెగం. 4-26 రిఃఫ చంద్రః
8. నవ. శుక్ర. అనూ. అన్నప్రాశన. కేశ ఖండనోపనయన వివాహ నవగృహారంభ ప్రవేశాదీనాం కుంభః ౪.౯ ప. గం. 8-14

1991 ఫిబ్రవరి- ఫాల్గుణమాసం

17. శు. తది. ఆది. పూ.భా. ఆశ్వలాయనోపనయన స్వామినః ౪.3౪ పగం. 8-20 లగ్న చంద్రః
,, ,, ,, ,, ఉభా అన్నప్రాశనోపనయన వివాహాదీనాం మేషో మతాం ౧౦.౪౧ పగం. 10-46 రిఃఫ చంద్రః

,, ,, ,, ,, వివాహాదీనాం ధనుః ౨౪.౧౭ రాగం 3-46
18. చవి. సోమ. ఉభా, కేశ ఖండనోపనయన వివాహాదీనాం మీనోవసుః పగం. ౪.౨౬ పగం 8 16 లగ్నచంద్రః
,, ,, ,, ,, రేవ. అన్నప్రాశన. కేశఖండనోపనయన వివాహాదీనాం మేషః ౧౦ 3౭ పగం 10-43 రిఃఫ చంద్రః
21. దశ. ఆది. ఆర్ద్రాఆశ్వలాయనోపనయన స్వమేషః ౯.౪౪ పగం 10-20
27. చతు. బుధ. ఆశ్రే. వాపి. కూప. తటాకారంభాదీనాం మీనం 3 ౧౨ ఉ గం 7-41
,, ,, ,, ,, మమ వివాహస్య ధనుః ౨౨.3౦ రాగం 3-7 ఏకార్గలః
మార్చి 1 బపా. శుక్ర ఉప. వివాహ. గర్భాధానం నవగృహ ప్రవేశాదీనాం కన్యా ౨౨ రాగం 8-1 లగ్న చంద్రః
3. తది. ఆది. హస్త అన్నప్రాశనోపనయన వివాహాదీనాం మేషః ౮.౪౫ పగం 9 52 షష్ఠ చంద్రః
,, ,, ,, ,, ,, చిత్ర వివాహ గర్భాదానాదీనాం కన్యా చోరః ౪ ౨౧ రాగం 7 53 ఏకార్గలః
4. చవి. సోమ. చిత్ర అన్నప్రాశన కేశఖండనోపనయనాదీనాం మేషః ౮ 3౭ పగం 9-48
6. షష్ఠి. బుధ. విశా. గర్భాధానస్య కన్యా 3.౪౯ రాగం. 7-40

మంగళం మహత్ శ్రీశ్రీశ్రీశ్రీ

గమనిక.- పై చూపబడిన ముహూర్తములలో విజయనగర ప్రాంతవాసులు 6 నిమిషములు తీసివేసియు, విజయవాడ ప్రాంతవాసులు 5 నిమిషములు కలిపియు, హైదరాబాదు ప్రాంతవాసులు 12 నిమిషములు కలిపియు గ్రహించవలెను.

సంవత్సరములు 60

ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోద, ప్రజాపతి, అంగీరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర, బహుధాన్య, ప్రమాథి, విక్రమ, వృష, చిత్రభాను, సుభాను, తారణ, పార్థివ, వ్యయ, సర్వజిత్, సర్వధారి, విరోధి, వికృతి, ఖర, నందన, విజయ, జయ, మన్మథ, దుర్ముఖి, హేమళంబ, విళంబి, వికారి, శార్వరి, ప్లవ, శుభకృత్, శోభకృత్, క్రోధి, విశ్వావసు, పరాభవ, ప్లవంగ, కీలక, సౌమ్య, సాధారణ, విరోధికృత్, పరీధావి, ప్రమాది, ఆనంద, రాక్షస, నల, పింగళ, కాళయుక్త, సిద్ధార్థ, రౌద్ర, దుర్మతి, దుందుభి, రుధిరోద్గారి, రక్తాక్షి, క్రోధన, క్షయ.

అవయవములు అదురట వలన శుభాశుభములు

కుడిప్రక్క అదిరిన మేలు. ఎడమప్రక్క మధ్యము ఫలము. నడి నెత్తిన మృష్టాన్నము. నొసట మేలు. కుడి చెంప రాజభయము. ఎడమచేయి ఉద్యోగము. స్త్రీలకు కుడి కన్ను కీడు. ఎడమ కన్ను మేలు పురుషులకు ఎడమ కన్ను కీడు. కుడి కన్ను మేలు. రెండు కన్నులు అదిరిన మేలు ముక్కు రోగము పై పెదవి కలహము. క్రింది పెదవి భోజన సౌఖ్యము. గడ్డము లాభము. కుడి చెక్కిలి ధనము. ఎడమ చెక్కిలి దొంగల భయము. కుడి భుజము సంభోగము. ఎడమ భుజము కీడు. రొమ్ము ధనము. చేతులు వాహన లాభము. అరచెయి సంతాపము. కుడి తొడ రాజ భయము. మోకాళ్ళు జాడ్యము. మిగాళ్ళు ధాన్య లాభము. అరికాళ్ళు సౌఖ్యము. ప్రక్క ఆభరణ ప్రాప్తి

విజయవాడ కేంద్రమునుండి నూరు మైళ్ల వర్కు ఇండియన్ స్టాండర్డు టయం ప్రకారం సూర్యోదయాస్తమయములు గంటలు, నిముషములు

తారీఖు	1990 ఏప్రియల్ సూ.ఉ.	1990 ఏప్రియల్ సూ.అ.	1990 మేయ్ సూ.ఉ.	1990 మేయ్ సూ.అ.	1990 జూన్ సూ.ఉ.	1990 జూన్ సూ.అ.	1990 జూలై సూ.ఉ.	1990 జూలై సూ.అ.	1990 ఆగస్టు సూ.ఉ.	1990 ఆగస్టు సూ.అ.	1990 సెప్టెంబరు సూ.ఉ.	1990 సెప్టెంబరు సూ.అ.	1990 అక్టోబరు సూ.ఉ	1990 అక్టోబరు సూ.అ	1990 నవంబరు సూ.ఉ	1990 నవంబరు సూ.అ	1990 డిశంబరు సూ.ఉ	1990 డిశంబరు సూ.అ	1991 జనవరి సూ.ఉ	1991 జనవరి సూ.అ	1991 ఫ్రిబ్రవరి సూ.ఉ	1991 ఫ్రిబ్రవరి సూ.అ	1991 మార్చి సూ.ఉ	1991 మార్చి సూ.అ
1	6-5	6-19	5-44	6-25	5-36	6-35	5-40	6-42	5-49	6-38	5-55	6-19	5-59	5-56	6-6	5-36	6-22	5-31	6-38	5-44	6-40	6-2	6-27	6-13
2	6-4	6-19	5-44	6-25	5-36	6-35	5-40	6-42	5-50	6-38	5-55	6-19	5-59	5-55	6-7	5-35	6-22	5-31	6-38	5-44	6-40	6-3	6-27	6-13
3	6-3	6-19	5-43	6-25	5-36	6-36	5-40	6-42	5-50	6-37	5-56	6-19	5-59	5-54	6-7	5-35	6-23	5-32	6-39	5-45	6-39	6-3	6-26	6-13
4	6-2	6-19	5-43	6-25	5-36	6-36	5-41	6-43	5-50	6-37	5-56	6-18	5-59	5-53	6-8	5-34	6-23	5-32	6-39	5-45	6-39	6-3	6-25	6-13
5	6-1	6-19	5-42	6-26	5-36	6-36	5-41	6-43	5-50	6-36	5-56	6-17	5-59	5-52	6-8	5-34	6-24	5-32	6-39	5-46	6-39	6-4	6-25	6-14
6	6-0	6-19	5-42	6-26	5-36	6-37	5-42	6-43	5-51	6-36	5-56	6-16	5-59	5-51	6-8	5-33	6-24	5-32	6-39	5-47	6-39	6-5	6-24	6-14
7	6-0	6-20	5-41	6-26	5-36	6-37	5-42	6-43	5-51	6-35	5-56	6-15	6-0	5-51	6-9	5-33	6-25	5-32	6-40	5-48	6-39	6-5	6-23	6-14
8	5-59	6-20	5-41	6-27	5-36	6-37	5-43	6-43	5-51	6-35	5-56	6-14	6-0	5-50	6-9	5-33	6-26	5-33	6-40	5-48	6-38	6-5	6-22	6-14
9	5-58	6-20	5-41	6-27	5-36	6-37	5-43	6-43	5-51	6-34	5-56	6-13	6-0	5-50	6-10	5-33	6-26	5-33	6-40	5-48	6-38	6-6	6-22	6-15
10	5-57	6-20	5-40	6-27	5-36	6-37	5-43	6-43	5-52	6-34	5-56	6-12	6-0	5-49	6-10	5-32	6-27	5-33	6-40	5-49	6-37	6-6	6-21	6-15
11	5-57	6-20	5-40	6-28	5-36	6-38	5-43	6-43	5-52	6-34	5-56	6-11	6-0	5-48	6-11	5-32	6-28	5-34	6-41	5-50	6-37	6-7	6-20	6-15
12	5-56	6-20	5-40	6-28	5-36	6-38	5-43	6-42	5-52	6-33	5-57	6-11	6-1	5-47	6-11	5-32	6-29	5-34	6-41	5-51	6-37	6-7	6-20	6-16
13	5-55	6-21	5-39	6-28	5-36	6-38	5-43	6-42	5-52	6-32	5-57	6-10	6-1	5-47	6-12	5-32	6-29	5-34	6-41	5-51	6-36	6-7	6-19	6-16
14	5-55	6-21	5-39	6-29	5-36	6-39	5-44	6-42	5-52	6-32	5-57	6-9	6-1	5-46	6-12	5-32	6-29	5-34	6-41	5-52	6-36	6-8	6-18	6-16
15	5-54	6-21	5-39	6-29	5-36	6-39	5-44	6-42	5-53	6-31	5-57	6-8	6-1	5-45	6-13	5-31	6-30	5-35	6-41	5-52	6-35	6-8	6-18	6-16
16	5-53	6-21	5-38	6-29	5-36	6-39	5-44	6-42	5-53	6-31	5-57	6-7	6-1	5-44	6-13	5-31	6-30	5-35	6-41	5-53	6-35	6-9	6-17	6-16
17	5-53	6-22	5-38	6-29	5-37	6-40	5-45	6-42	5-53	6-30	5-57	6-7	6-1	5-43	6-14	5-31	6-31	5-36	6-41	5-53	6-34	6-9	6-16	6-16
18	5-52	6-22	5-37	6-30	5-37	6-40	5-45	6-42	5-53	6-29	5-57	6-6	6-2	5-43	6-14	5-31	6-31	5-36	6-42	5-54	6-34	6-10	6-15	6-16
19	5-51	6-22	5-37	6-30	5-37	6-40	5-46	6-42	5-53	6-29	5-57	6-5	6-2	5-42	6-15	5-31	6-32	5-37	6-42	5-55	6-33	6-10	6-14	6-16
20	5-51	6-22	5-37	6-30	5-37	6-40	5-46	6-42	5-54	6-29	5-57	6-4	6-2	5-42	6-15	5-31	6-33	5-38	6-42	5-56	6-33	6-10	6-14	6-17
21	5-50	6-22	5-37	6-31	5-37	6-40	5-46	6-41	5-54	6-28	5-57	6-3	6-2	5-41	6-16	5-31	6-33	5-38	6-42	5-56	6-32	6-10	6-13	6-17
22	5-49	6-22	5-37	6-31	5-38	6-41	5-46	6-41	5-54	6-27	5-58	6-3	6-3	5-41	6-17	5-31	6-34	5-39	6-42	5-57	6-32	6-11	6-12	6-17
23	5-49	6-23	5-37	6-31	5-38	6-41	5-47	6-41	5-54	6-26	5-58	6-2	6-3	5-40	6-17	5-31	6-34	5-39	6-41	5-57	6-31	6-11	6-11	6-17
24	5-48	6-23	5-36	6-32	5-38	6-41	5-47	6-41	5-54	6-25	5-58	6-1	6-3	5-39	6-18	5-31	6-35	5-40	6-41	5-57	6-30	6-11	6-10	6-17
25	5-48	6-23	5-36	6-32	5-38	6-41	5-47	6-41	5-54	6-24	5-58	6-0	6-4	5-39	6-18	5-31	6-35	5-40	6-41	5-58	6-30	6-12	6-10	6-18
26	5-47	6-23	5-36	6-32	5-39	6-42	5-48	6-40	5-55	6-24	5-58	5-59	6-4	5-38	6-19	5-31	6-35	5-40	6-41	5-59	6-29	6-12	6-9	6-18
27	5-46	6-24	5-36	6-33	5-39	6-42	5-48	6-40	5-55	6-23	5-58	5-58	6-5	5-38	19	5-31	6-36	5-41	6-41	5-59	6-29	6-13	6-8	6-18
28	5-46	6-24	5-36	6-33	5-39	6-42	5-48	6-39	5-55	6-22	5-58	5-58	6-5	5-37	6-20	5-31	6-36	5-41	6-41	6-0	6-28	6-13	6-7	6-18
29	5-45	6-24	5-36	6-34	5-39	6-42	5-49	6-39	5-55	6-22	5-58	5-57	6-5	5-37	6-20	5-31	6-30	5-41	6-41	6-0			6-7	6-18
30	5-45	6-24	5-36	6-34	5-40	6-42	5-49	6-39	5-55	6-21	5-59	5-57	6-6	5-37	6-20	5-31	6-37	5-42	6-41	6-1			6-6	6-18
31			5-36	6-34			5-49	6-38	5-55	6-20			6-6	5-37			6-38	5-43	6-40	6-1			6-5	6-18

విజయనగరం కేంద్రమునుండి నూరు మైళ్ల వర్కు ఇండియన్ స్టాండర్డు టయిం ప్రకారం సూర్యోదయాస్తమయ గంటలు, నిముషములు

తారీఖు	1990 ఏప్రియల్ సూ.ఉ.	సూ.అ.	1990 మేయ్ సూ.ఉ.	సూ.అ.	1990 జూన్ సూ.ఉ.	సూ.అ.	1990 జూలై సూ.ఉ.	సూ.అ.	1990 ఆగస్టు సూ.ఉ.	సూ.అ.	1990 సెప్టెంబరు సూ.ఉ.	సూ.అ.
1	5-53	6- 8	5-32	6-15	5-21	6-26	5-26	6-34	5-36	6-29	5-43	6-10
2	5-52	6- 8	5-31	6-16	5-21	6-27	5-26	6-34	5-36	6-29	5-43	6- 9
3	5-51	6- 8	5-30	6-16	5-21	6-27	5-26	6-34	5-36	6-28	5-44	6- 8
4	5-50	6- 9	5-30	6-16	5-21	6-27	5-26	6-34	5-37	6-28	5-44	6- 7
5	5-50	6- 9	5-29	6-16	5-21	6-28	5-27	6-34	5-37	6-27	5-44	6- 6
6	5-49	6- 9	5-29	6-17	5-21	6-28	5-27	6-34	5-37	6-27	5-44	6- 6
7	5-48	6- 9	5-28	6-17	5-21	6-28	5-27	6-34	5-38	6-26	5-44	6- 5
8	5-47	6- 9	5-28	6-18	5-21	6-29	5-28	6-34	5-38	6-26	5-44	6- 4
9	5-46	6-10	5-27	6-18	5-21	6-29	5-28	6-34	5-38	6-25	5-45	6- 3
10	5-46	6-10	5-27	6-18	5-21	6-29	5-28	6-34	5-38	6-25	5-45	6- 2
11	5-45	6-10	5-27	6-18	5-22	6-30	5-29	6-34	5-39	6-24	5-45	6- 1
12	5-44	6-10	5-26	6-19	5-22	6-30	5-29	6-34	5-39	6-24	5-45	6- 1
13	5-43	6-11	5-26	6-19	5-22	6-30	5-29	6-34	5-39	6-23	5-45	6- 0
14	5-43	6-11	5-25	6-20	5-22	6-30	5-30	6-34	5-39	6-22	5-45	5-59
15	5-42	6-11	5-25	6-20	5-22	6-31	5-30	6-34	5-40	6-22	5-45	5-58
16	5-41	6-11	5-24	6-21	5-22	6-31	5-30	6-34	5-40	6-21	5-46	5-57
17	5-40	6-12	5-24	6-21	5-22	6-31	5-31	6-34	5-40	6-21	5-46	5-56
18	5-40	6-12	5-24	6-21	5-22	6-31	5-31	6-33	5-40	6-20	5-46	5-55
19	5-39	6-12	5-24	6-21	5-22	6-32	5-32	6-33	5-41	6-19	5-46	5-55
20	5-38	6-12	5-23	6-22	5-23	6-32	5-32	6-33	5-41	6-19	5-46	5-54
21	5-38	6-13	5-23	6-22	5-23	6-32	5-32	6-33	5-41	6-18	5-46	5-53
22	5-37	6-13	5-23	6-23	5-23	6-33	5-33	6-33	5-41	6-17	5-46	5-52
23	5-36	6-13	5-23	6-23	5-23	6-33	5-33	6-32	5-41	6-16	5-47	5-51
24	5-36	6-13	5-23	6-23	5-24	6-33	5-33	6-32	5-42	6-16	5-47	5-50
25	5-35	6-14	5-22	6-24	5-24	6-33	5-33	6-32	5-42	6-15	5-47	5-49
26	5-34	6-14	5-22	6-24	5-24	6-33	5-34	6-32	5-42	6-14	5-47	5-49
27	5-34	6-14	5-22	6-24	5-24	6-33	5-34	6-31	5-42	6-14	5-47	5-48
28	5-33	6-14	5-22	6-25	5-25	6-33	5-35	6-31	5-42	6-13	5-48	5-47
29	5-32	6-15	5-22	6-25	5-25	6-34	5-35	6-30	5-43	6-12	5-48	5-46
30	5-32	6-15	5-22	6-25	5-25	6-34	5-35	6-30	5-43	6-11	5-48	5-45
31			5-22	6-26			5-36	6-30	5-43	6-10		

తారీఖు	1990 అక్టోబరు సూ.ఉ	సూ.అ	1990 నవంబరు సూ.ఉ	సూ.అ	1990 డిశంబరు సూ.ఉ	సూ.అ	1991 జనవరి సూ.ఉ	సూ.అ	1991 ఫిబ్రవరి సూ.ఉ	సూ.అ.	1991 మార్చి సూ.ఉ	సూ.అ
1	5-48	5-44	5-57	5-23	6-13	5-17	6-30	5-29	6-31	5-48	6-17	6- 0
2	5-48	5-43	5-57	5-22	6-14	5-17	6-30	5-30	6-31	5-49	6-17	6- 1
3	5-48	5-43	5-58	5-22	6-14	5-17	6-30	5-31	6-31	5-49	6-16	6- 1
4	5-49	5-42	5-58	5-21	6-15	5-18	6-31	5-31	6-30	5-50	6-15	6- 1
5	5-49	5-41	5-59	5-21	6-15	5-18	6-31	5-32	6-30	5-50	6-14	6- 2
6	5-49	5-40	5-59	5-21	6-16	5-18	6-31	5-32	6-29	5-51	6-14	6- 2
7	5-49	5-39	6- 0	5-20	6-17	5-19	6-31	5-33	6-29	5-52	6-13	6- 2
8	5-49	5-39	6- 0	5-20	6-17	5-19	6-32	5-34	6-29	5-52	6-12	6- 3
9	5-50	5-38	6- 1	5-20	6-18	5-19	6-32	5-34	6-29	5-53	6-11	6- 3
10	5-50	5-37	6- 1	5-19	6-19	5-19	6-32	5-35	6-28	5-53	6-11	6- 3
11	5-50	5-36	6- 2	5-19	6-19	5-19	6-32	5-36	6-28	5-53	6-10	6- 3
12	5-50	5-35	6- 2	5-19	6-20	5-20	6-32	5-36	6-27	5-54	6- 9	6- 4
13	5-51	5-35	6- 3	5-18	6-20	5-20	6-33	5-37	6-27	5-54	6- 8	6- 4
14	5-51	5-34	6- 3	5-18	6-21	5-20	6-33	5-37	6-26	5-55	6- 8	6- 4
15	5-51	5-33	6- 4	5-18	6-21	5-21	6-33	5-38	6-26	5-55	6- 7	6- 4
16	5-51	5-32	6- 4	5-18	6-22	5-21	6-33	5-39	6-25	5-56	6- 6	6- 5
17	5-52	5-32	6- 5	5-17	6-23	5-22	6-33	5-39	6-25	5-56	6- 5	6- 5
18	5-52	5-31	6- 5	5-17	6-23	5-22	6-33	5-40	6-24	5-57	6- 4	6- 5
19	5-52	5-30	6- 6	5-17	6-24	5-22	6-33	5-41	6-24	5-57	6- 4	6- 5
20	5-53	5-30	6- 7	5-17	6-24	5-23	6-33	5-41	6-23	5-57	6- 3	6- 5
21	5-53	5-29	6- 7	5-17	6-25	5-23	6-33	5-42	6-22	5-58	6- 2	6- 6
22	5-53	5-29	6- 8	5-17	6-25	5-24	6-33	5-43	6-22	5-58	6- 1	6- 6
23	5-54	5-28	6- 8	5-17	6-26	5-25	6-33	5-43	6-21	5-58	6- 0	6- 6
24	5-54	5-27	6- 9	5-17	6-26	5-25	6-33	5-44	6-21	5-59	5-59	6- 6
25	5-54	5-27	6- 9	5-17	6-27	5-25	6-33	5-44	6-20	5-59	5-59	6- 7
26	5-55	5-26	6-10	5-17	6-27	5-26	6-32	5-45	6-19	6- 0	5-58	6- 7
27	5-55	5-25	6-11	5-17	6-28	5-27	6-32	5-46	6-19	6- 0	5-57	6- 7
28	5-55	5-25	6-11	5-17	6-28	5-27	6-32	5-46	6-18	6- 0	5-56	6- 7
29	5-56	5-24	6-12	5-17	6-28	5-28	6-32	5-47			5-55	6- 7
30	5-56	5-24	6-12	5-17	6-29	5-28	6-32	5-47			5-55	6- 8
31	5-57	5-23			6-29	5-29	6-32	5-48			5-54	6- 8

వివాహమునకుపయోగించు రాశికూటాది చక్రము

నక్షత్రము	రాశి	వర్గం	వశ్యం	యోని	గణం	నాడి	రాశీశుడు
అశ్విని	మేషము	క్షత్రి	చతుష్ప	అశ్వ	దేవ	ఆది	కుజుడు
భరణి	మేషము	క్షత్రి	చతుష్ప	గజ	మను	మధ్య	కుజుడు
కృత్తిక 1 పా	మేషము	క్షత్రి	చతుష్ప	మేక	రాక్ష	అంత్య	కుజుడు
కృత్తి 2, 3, 4	వృషభము	వైశ్య	చతుష్ప	మేక	రాక్ష	అంత్య	శుక్రుడు
రోహిణి	వృషభం	వైశ్య	చతుష్ప	సర్ప	మను	అంత్య	శుక్రుడు
మృగశిర 1, 2	వృషభం	వైశ్య	చతుష్ప	సర్ప	దేవ	మధ్య	శుక్రుడు
మృగశిర 3, 4	మిధున	శూద్ర	మనుష్య	సర్ప	దేవ	మధ్య	బుధుడు
ఆర్ద్ర	మిధున	శూద్ర	మను	శునక	మను	ఆది	బుధుడు
పునర్వసు 1, 2, 3	మిధున	శూద్ర	మను	మార్జాల	దేవ	ఆది	బుధుడు
పునర్వ 4వ పా	కర్కాట	బ్రాహ్మ	జలచర	మార్జాల	దేవ	ఆది	చంద్రుడు
పుష్యమి	కర్కాట	బ్రాహ్మ	జలచర	ఛాగ	దేవ	మధ్య	చంద్రుడు
ఆశ్రేష	కర్కాట	బ్రాహ్మ	జలచర	మార్జాల	రాక	అంత్య	చంద్రుడు
మఘ	సింహ	క్షత్రి	చతుష్ప	మూషక	రాక్ష	అంత్య	రవి
పూర్వఫల్గుని	సింహ	క్షత్రి	చతుష్ప	మూషక	మను	మధ్య	రవి
ఉత్తర 1వ పా	సింహ	క్షత్రి	చతుష్ప	గోవు	మను	ఆది	రవి
ఉత్తర 2, 3, 4, పా	కన్య	వైశ్య	మను	గోవు	మను	ఆది	బుధుడు
హస్త	కన్య	వైశ్య	మను	మహిష	దేవ	ఆది	బుధుడు
చిత్ర 1, 2 పా	కన్య	వైశ్య	మను	వ్యాఘ్రు	రాక్ష	మధ్య	బుధుడు
చిత్ర 3, 4 పా	తుల	శూద్ర	మను	వ్యాఘ్రు	రాక్ష	మధ్య	శుక్రుడు
స్వాతి	తుల	శూద్ర	మను	మహి	దేవ	అంత్య	శుక్రుడు
విశాఖ 1, 2, 3	తుల	శూద్ర	మను	వ్యాఘ్రు	రాక్ష	అంత్య	శుక్రుడు
విశాఖ 4వ పా	వృశ్చిక	బ్రాహ్మ	కీట	వ్యాఘ్రు	రాక్ష	అంత్య	కుజుడు
అనూరాధ	వృశ్చిక	బ్రాహ్మ	కీట	లేడి	దేవ	మధ్య	కుజుడు
జ్యేష్ఠ	వృశ్చిక	బ్రాహ్మ	కీట	లేడి	రాక్ష	ఆది	కుజుడు
మూల	ధను	క్షత్రి	మను	శునక	రాక్ష	ఆది	గురుడు
పూర్వాషాఢ	ధను	క్షత్రి	చతుష్ప	వానర	మను	మధ్య	గురుడు
ఉ.షా. 1వ పా	ధను	క్షత్రి	చతు	ముంగిస	మను	అంత్య	గురుడు
ఉషా. 2, 3, 4 పా	మకర	వైశ్య	చతు	ముంగిస	మను	అంత్య	శని
శ్రవణ	మకర	వైశ్య	చతు	వానర	దేవ	అంత్య	శని
ధని 1, 2	మకర	వైశ్య	జలచర	సింహ	రాక్ష	మధ్య	శని
ధని 3, 4	కుంభ	శూద్ర	మను	సింహ	రాక్ష	మధ్య	శని
శత	కుంభ	శూద్ర	మను	అశ్వ	రాక్ష	ఆది	శని
పూ.భా 1, 2, 3	కుంభ	శూద్ర	మను	సింహ	మను	ఆది	శని
పూ.భా 4వ పా	మీన	బ్రాహ్మ	మను	సింహ	మను	ఆది	గురుడు
ఉ.భా	మీన	బ్రాహ్మ	జలచర	గోవు	మను	మధ్య	గురుడు
రేవ	మీన	బ్రాహ్మ	జలచర	గజ	దేవత	అంత్య	గురు

వివరణము : వర్ణకూటము వరునకు ఉత్తమ వర్ణము శుభము 2 దశ్యకూటము మనుష్యునకు జలచరమును వశ్యము సింహముకాదు. 3. తారాకూటము అన్యోన్యము. 3,5,7 తారలు శుభములుకావు. 4. యోని పొంతనము విరోధ జంతువులు పనికిరావు. 5. రాశ్యాధిపతులకు మైత్రి శుభము. 6. గణకూటము ఏకగణము శుభము. 7. రాశి కూటము షష్ఠాష్టకములు కూడవు 8. నాడీకూటము ఏకనాడి శుభము కాదు.

వధూవరులకేక నక్షత్రమయిన వివాహమునకు శుభనక్షత్రములు

వధూవరులకేక నక్షత్రమయి భిన్నరాశి కలవారైనను, ఏకరాశియయి యుండి భిన్న నక్షత్రములయియున్నను శుభప్రదము.

రోహిణి, ఆర్ద్ర, పుష్య, మఘ, విశాఖ, శ్రవణము, ఉత్తరాభాద్ర, రేవతి ఈ 8 నక్షత్రములలోను వధూవరులు ఏక నక్షత్రము వారయినను వివాహము చేయవచ్చును.

అశ్విని, భరణి, అశ్రేష, పూర్వఫల్గుని, స్వాతి, మూల శతభిషము ఈ 7 నక్షత్రములు మధ్యమములు, తక్కిన నక్షత్రములు ఒక్కటియైనచో వధూవరులకు నాశనము కల్గును.

వివాహయోగ్యాయోగ్య సంబంధ నిర్ణయము

కూటస్థ పురుషుడు లగాయతు 4వ పురుషుడు 4వ స్త్రీనిన్ని, 5వ స్త్రీని వివాహము చేసికొనవచ్చును. 4వ పురుషుడు 6వ స్త్రీని వివాహము చేసుకొనకూడదు. మూడవ పురుషుడు మూడవ స్త్రీని వివాహము చేసుకొనవచ్చునని కొందరు, చేసుకొనకూడదని కొందరి మతము. సప్త పురుషానంతరము, ఏసంబంధమువలె వివాహము చేయవచ్చును. అత్త వరుసలో మేనమామభార్య చెల్లెలను, కూతురు వరుసలో మేనమామ కూతురి కూతురు. కోడలు వరుసలో మేనమామ కొడుకు కూతురు. మేనమామకు మేనకోడలిని, కోడలియొక్క చెల్లెలును, అన్నకు వాగ్దత్తమైన కన్యను. గురుపుత్రికను, క్రయము పొందిన కన్యను, భార్యయొక్క తోబుట్టువు కూతురిని, సవతి మేనకోడలను, పినతండ్రి భార్యచెల్లెలను అమె కూతురిని, పినతల్లి పెదతల్లి సవతికూతురు కూతురును, అన్యభార్య చెల్లెలను వివాహమాడరాదు. తండ్రివర్గములో 7 తరాలు, తల్లివర్గంలో 5 తరాలు సవతితల్లి వర్గములో 3 తరాలు వివాహమాడరాదు.

జన్మ నక్షత్రమున చేయదగిన, చేయదగని శుభ కార్యములు

జన్మ నక్షత్రము నిషేక, యాగ, చౌళకర్మ అన్నప్రాశన, వ్యవసాయ, ఉపనయన, పట్టాభిషేక, భూసంపావన, అక్షరాభ్యాసములయందు శుభము నిచ్చును. ఇతర కర్మలయిన పుంసవనము, యుద్ధము సీమంతము, గర్భాదానము, శ్రాద్ధము, క్షవురకర్మ, అవుషధ సెవ, ప్రయాణము వీనియందు శుభప్రదము. స్త్రీణాం జన్మత్రయం శ్రేష్ఠమని చెప్పబడుటవలనను 'పుం వివాహ ముదితం శుభంబుదై' అని చెప్పబడుటవలన వివాహ విషయమై జన్మ నక్షత్రము స్త్రీ పురుషులకు శ్రేష్ఠము.

వధూవరులకు పరస్పర వైరముగలిగించు వేధ నక్షత్రములు

అశ్విని-జ్యేష్ఠలకు; భరణ్యనూరాధలకు; కృత్తికా విశాఖలకు: రోహిణిస్వాతులకు; ఆర్ద్రాశ్రవణములకు; పునర్వసూత్తరాషాఢలకు; పుష్య పూర్వాషాఢలకు. ఆశ్రేషామూలలకు; మఘారేవతులకు; పూర్వఫల్గున్యుత్తరాభాద్రలకు; ఉత్తరఫల్గునీ పూర్వాభాద్రలకు; హస్త శతతారలకు పరస్పర వేధ గలిగియుండును, గాన ఈ నక్షత్రముల జంటలలో నొక జంట దంపతుల జన్మనక్షత్రమైయుండెనేని దంపతులకు కలహకరంబగును. ద్వినక్షత్రములగు చిత్రా మృగశిర ధనిష్ఠలును పరస్పర వైరముగలవైయుండును.

క్రొత్త కోడలు ప్రథమవరమున నివసించుటవలన గలుగు ఫలము

వివాహమయిన పిదప మొదటిదియగు ఆషాఢ మాసమున కోడలు అత్తవారింటనున్న అత్తకు గండము, క్షయమాసము అత్తవారింటనున్న తానే మరణించును. జ్యేష్ఠ మాసమున అత్తవారింటనున్న బావకు గండము, పుష్య మాసమున అత్తవారింటనున్న మామకు గండము, అధిక మాసమున అత్తవారింటనున్న పతికి గండము, చైత్ర మాసమున తండ్రి యింటనున్న తండ్రికి గండము, మిగిలిన మాసములు శుభ ప్రదమయినవి-

వాస్తు ప్రకరణము

గ్రామార్వణము

గ్రామము యొక్క నామ నక్షత్రము నుండి పురుషుని నామనక్షత్రమువర్కు లెక్కించవలయును. మొదట 5 నక్షత్రములయిన లాభము. పిమ్మట 3 ధనక్షయము. తరువాత 5 ధనధాన్య లాభము. తరువాత 6 స్త్రీ దరిద్రము. తరువాత ఒకటి పాదపీడ తరువాత 4 సంపద తరువాత ఒకటి భయపీడలు. తరువాత ఒకటి కలహము. తరువాత ఒకటి బేదము.

ఇటుకలు తీయుట

కుజాడున్న నక్షత్రము నుండి ముహూర్త కాల నక్షత్రము వరకు లెక్కించవలయును. 1ల 5 నక్షత్రములు శుభప్రదము. 6ల 8 అపదము. 9ల 11 శుభము. 12ల 16 అశుభము. 17ల 23

శుభము. 24ల 28 అశుభము. ఇటుకలపై నిప్పు పెట్టుటకు కుజాదున్న నక్షత్రము నుండియే లెక్క పెట్టవలయును. 1ల 7 శోకము. 8ల 12 లాభము. 13ల 19 రోగము. 20ల 23కు భయము. 24ల 28 సుఖము కలుగును.

వాస్తు పరిజ్ఞానము

వస ధాతువునకు నివాసమని యర్థము. నివాసయోగ్య గృహ నిర్మాణమును తెల్పు శాస్త్రమునకు వాస్తు శాస్త్రమని పేరు. నూతనముగా గృహమును కట్టవలయునను కోరిక గలవారు మొదట స్థల పరీక్షను చేయవలయును. ఆ స్థలము పుష్ప ఫల వృక్షములతోను, నుతజల పూర కూపముతోను అందముగా మనోహరముగా నుండవలయును. వీధి శూలలు లేకుండగా నుండవలయును. శివదృష్టి పడకుండగా విష్ణు పృష్ఠము కాకుండగా నుండవలయును. ఆ స్థలములో అడుగు వెడల్పు అడుగు పొడవు అడుగులోతుగల గోతిని త్రవ్వి ఆ మట్టితోనే పూడ్చగ మట్టి మిగిలినస్థలమున నివసించినచో పుత్రపౌత్ర వంశాభివృద్ధితోను ధనధాన్య సమృద్ధితోను జీవింతురు. అట్టి గోతిని తీసి సూర్యాస్తమయ సమయమున ఆ గోతిని నీటితో నింపి వేడలవలయును. మరుసటిదిన సూర్యోదయ సమయమున వచ్చి చూడగా జల శేషమున్న మంచి స్థలమనియు బురదగానున్న మధ్యమనియు, బీటలు తీసిన నివాసయోగ్యము కాదనియు గ్రహించనగును. బ్రాహ్మణులకు తెల్ల నేల, రాజునకు ఎర్రని నేల, వైశ్యునకు పచ్చని నేల, శూద్రునకు నల్లని నేల, ప్రశస్తము. గృహము కట్టు స్థలము కొంజేరు లేకుండగాను, సమ చతురశ్రముగాగాని, దీర్ఘ చతురస్రాకారముగాగాని యుండవలయును.

మేష చైత్ర మాసములో గృహారంభము చేసిన భయము. విత్తహాని కలుగును. వృషభ వైశాఖ మాసములలో శుభము. ధన లాభము. మిధున జ్యేష్ఠ మాసములలో మరణము, కర్కాటకాషాఢ మాసములలో పశు నాశనము, సింహ శ్రావణ మాసములలో పుత్రవృద్ధి - సుఖము. కన్యా భాద్రపద మాసములలో రోగము, తులాశ్వయుజ మాసములలో కలహము - సౌఖ్యము; వృశ్చిక కార్తిక మాసములలో ధన సమృద్ధి, ధనుర్మార్గశిర మాసములలో హాని - భయము. మకర పౌష మాసములలో అగ్నిభయము. కుంభ మాఘ మాసములలో పుత్రరత్న వృద్ధి, మీన ఫాల్గున మాసములలో రత్న లాభము. మహా భయము కలుగును. చాంద్ర మాసములలో వైశాఖ - శ్రావణ - కార్తిక - మాఘ మాసములు గృహారంభమునకు శుభప్రదము. సౌర మాసములలో వృషభ - సింహ - వృశ్చిక - కుంభములుత్తమములు. మేష- కర్కాటక- తులా మకర మాసములు మధ్యమములు. తక్కినవి నింద్యములు. కావున విచారించి మంచి మాసములయందు శంకుస్థాపన ముత్తమము. విదియ- తదియ- పంచమి- దశమి- ఏకాదశి- త్రయోదశి- పూర్ణిమ అను తిథులను అశ్విని- రోహిణి 2-3-4 పాదములు మాత్రము- మృగశిర- పునర్వసు- ఉత్తర-హస్త- చిత్త- స్వాతి- అనూరాధ- ఉత్తరాషాఢ- శ్రవణము- ధనిష్ఠ- శతభిషము- రేవతి- వీట్నియందున గృహారంభము గావించిన పుత్ర పౌత్రాభివృద్ధి గల్గిన ధన ధాన్య వస్తు సంపదలతో తులతూగుచుందురు. సోమ, శుక్రవారములు సౌఖ్యము. బుధ, గురువారములు ధన సమృద్ధి. సూర్యాంగారక వారములు దుఃఖము. శనివారము-చోర భయము కలుగును. వృషభ మిధున- సింహ- వృశ్చిక- ధనుస్సు- కుంభం మీన లగ్నములు ప్రశస్తములు. అష్టమ శుద్ధిలేని ముహూర్తములు, కర్తరి దినములు- చక్రశుద్ధులు లేని ముహూర్తములు పనికిరావు.

వాస్తు పురుషుడు భాద్రపదాశ్వయుజ కార్తిక మాసములలో తూర్పు శిరస్సుగా శయనించుట వలన స్థలములో తూర్పు ఉత్తర దిశలయందు గృహమును కట్టవచ్చును. మార్గశిర పౌష మాఘ మాసములలో దక్షిణ దిశగా శయనించుట వలన స్థలములో తూర్పు దక్షిణ దిశలయందు గృహమును కట్టవచ్చును. ఫాల్గున చైత్ర వైశాఖ మాసములలో పడమర శిరస్సుగా శయనించుట వలన స్థలములో దక్షిణ పశ్చిమ దిశలయందు గృహమును కట్టవచ్చును. జ్యేష్ఠాషాఢ శ్రావణ మాసములలో ఉత్తర శిరస్సుగా శయనించుట వలన స్థలములో పశ్చిమోత్తర దిశలయందు గృహమును కట్టవచ్చు. గృహమును మట్టికీటులతో కట్టిన యెడల రెండు గోడలను కలిపి, ఇటుకలతో కట్టిన గోడ సెంటరు నుండి గోడ సెంటరునకు (లేక ఒక గోడ కలిపి) రాళ్ళతో కట్టిన గోడ వెలుపల కొలతలు (రెండు గోడలు కలిపి) పదమున్నకు స్థలముగా లెక్కించవలయును. పునాదులు ఎట్లున్నను భూతలోపరి భాగము నుండు గోడలను బట్టి చూచుకొనవలయును. క్షేత్రీయపదము భిన్నముగా నుండరాదు. ధ్వజాయముమీద గృహము కట్టిన ధన లాభము కలుగును. ధూమాయము- కలహము. సింహాయము- విజయమును (పశు శాలకు నొల్లదు) శ్వానాయము- హాని. వృషభాయము దన సమృద్ధి ఖరాయము- రాజభీతి, గజాయము- వంశవృద్ధి: కాకాయము- ఫలము లేకుండుటయే గాక చెరుపును కులుగును. తూర్పు- ఆగ్నేయము దక్షిణము నైఋతి- పశ్చిమము వాయువ్యము- ఉత్తరము- ఈశాన్యము అను దిక్కులకు అ, క, చ, ట, త, ప, య, శ వర్గులు స్వ వర్గులుగాను స్వస్థానముగాను పరిగణింపబడినవి. స్వవర్గు దిశకు 5వ వద్ద దిశ శత్రువర్గ దిశగా పరిగణింపబడినది. స్వవర్గు గృహము అభివృద్ధికరముగ శత్రువర్గు గృహము హానికరముగ నుండును. సుబ్బారావు అను పేరుగల వానికి శవర్గు ఈశాన్యము స్వస్థానము విదిశలలో గృహము కూడదు. కావున స్థలములలో తూర్పునగాని, ఉత్తరమునగాని యిల్లు కట్టవచ్చును. నైఋతి దిక్కు శత్రువర్గు కావున ఆ ప్రాంతమున గృహము కట్టరాదు శాస్త్రకారులు కొందరు మేష సింహ ధనూరాశుల వారు తూర్పు దిశయందు, వృషభ కన్యా మకరరాశులవారు దక్షిణ దిశయందు, మిధున తులా కుంభ రాశులవారు పశ్చిమ దిశయందు కర్కాటక వృశ్చిక మీన రాశులవారు ఉత్తర దిశయందు గృహము కట్టవచ్చునని చెప్పిరి. అదియు స్వవర్గునకు శత్రువర్గు స్థానము కాకున్న శోభావంతమగు మన్నది. గృహ నిర్మాణమున తూర్పు స్థాన గృహము అగ్నేయమున వంట గది, దక్షిణమున పడకటిల్లును, నైఋతి దిశయందు అయుధ పాకశాలయును పశ్చిమమున భోజన గృహము, వాయవ్య దిశయందు- పశుశాల, ఉత్తరమున- ధన ధాన్యశాల, ఈశాన్యమున దేవమందిరమును నుండవలయును. వివాహమునకు పొంతనము లెట్లు చూచుకొందురో అట్లే తన నక్షత్రము నుండి క్షేత్రపద జాత నక్షత్రము సరిపడునదీ లేనిదీ చూచుకొని సరియగు పదమున ఇల్లు కట్టవలయును. ఇట్లు చూచుటలో తన రాశి నుండి గృహనక్షత్ర రాశి 6, 8, 12 రాశియయిన ప్రయత్నముతో విడిచిపెట్టవలయును. గృహనక్షత్ర గృహవసతి నక్షత్రములు ఏక గణమయిన శుభఫలములు నిచ్చును. దేవ మనుష్య గణములయిన మధ్యమ ఫలమును, దేవ రాక్షస గణములయిన అధమ ఫలమును, కలహమునిచ్చును. మానుష, రాక్షస గణములయిన మరణము, ఋణగ్రస్తుడగును, మరణము- ఋణగ్రస్తుడగును.

గృహ కుడ్యములు మిక్కిలి మందముగా సన్నముగా నుండరాదు. మిక్కిలి పొడవుగా, గట్టిగా నుండరాదు రెండు మూరల వెడల్పుగాని రెండు జానల వెడల్పుగాని గోడ మందము పెట్టిన యెడల ధనము, సౌఖ్యము వృద్ధి పొందును. గృహమునందలి ద్వారములు మిక్కిలి పొడవుగా నుండిన చోర భయము, తక్కువగానున్న క్షుద్భయము కలుగును. కావున 64 అంగుళముల పొడవును, 34 అంగుళముల వెడల్పును కల ద్వారములుండవలయును. లేకున్న ఏడడుగుల పొడవు అయిదడుగుల వెడల్పుండవలయును. ఇట్లున్న శుభమునిచ్చును. ఇంటి యావరణలో మాత్రము దక్షిణము పడమర ఎత్తుగా నుండి తూర్పు ఉత్తరముగా నీరు ప్రవహించునట్లుండవలయును. నూతన గృహ ప్రవేశ విషయమున గృహారంభమునకు చెప్పబడిన నక్షత్రములలో అశ్విని, పునర్వసు, హస్త శ్రవణనక్షత్రములు చరలగ్నములు అశుభప్రదము. కప్పు వేయకుండగను, తలుపులు పెట్టకుండగను బలి యివ్వకుండగా (బలి అనగా, గుమ్మడికాయ) ప్రవేశించరాదు.

సోదరులుగాని తండ్రి కొడుకులుగాని ఇంటి స్థలమునుగాని ఇంటినిగాని పంచుకొనినప్పుడు పెద్దవారు పశ్చిమ దక్షిణ దిశలయందును, కనిష్ఠులు తూర్పు ఉత్తర దిశలయందును ఉండుట శ్రేయము. ఇందుంకు విలోమమయిన వ్యత్యస్త ఫలమును పొందుదురు. తూర్పు తల యంపికా పరుండిన విద్యాలాభము దక్షిణ శిరస్సుగా పరుండిన ఆయుర్వృద్ధి, ధన లాభము, పశ్చిమ శిరస్సుగా పరుండిన దుశ్చింత ఉత్తర శిరస్సయిన వ్యాధి, మృత్యువు కలుగును. స్వగృహమున తూర్పు దక్షిణ శిరస్సుగాను, పరగృహమున పశ్చిమ శిరస్సుగాను శయనించవలెను. ఉత్తర శిరస్సుగానెప్పుట శయనించరాదు.

గండ పురుష స్థితి

ఆషాఢ, భాద్రపద, ఆశ్వయుజ మాఘ మాసములయందు స్వర్గలోకమునకు, చైత్ర, శ్రావణ కార్తిక, పౌషమాసములయందు భూలోకమునంచును, వైశాఖ, జ్యేష్ఠ మార్గశిర, ఫాల్గున మాసములయందు పాతాళంబునను గండ పురుషుడు నివసించును. గండ పురుషుడు భూమిపై నివసించు కాలమున ఉజస్వల జననమైనచో విశేష దోషము కలదు. ఇతర లోకములయందున్నప్పుడు దుష్ట కాలమందు జననమయినను కొంచెము దోషము తగ్గియుండును.

గౌరి పంచాంగం కాలము - ౧౯

ఘడియలు 3.3 ౪ గంట ౧ నిమిషములు ౩౦

పగటి ముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్	అమృ	రోగం	విషం	విషం	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	ఉద్యో	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	శుభం	లాభం
౭	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	విషం
౪	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

ఆర్ద్ర	ఆశ్రే	ఉత్త	స్వా	జ్యే	ఉషా	శత	రే	కృ
పున	మ	హ	విశా	మూ	శ్ర	పూభా	అ	రో
పు	పు	చి	అనూ	పూషా	ధ	ఉభా	భ	మృ

ఇది జ్వర విషయమైన చక్రము జ్వరమున రవి. చంద్ర జన్మ నక్షత్రములు ఏక రేఖ యందుండిన రోగ పీడింపడు.

ఆనందాదియోగములు

ఆ	సో	మం	బుధ	గురు	శుక్ర	శని	
అ	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	శత	ఆనందయోగము ౧౫ దినములలో కార్యసిద్ధి
భ	ఆ	మ	చి	జ్యే	అ	పూ	కాలదండయో ౨౭ దినములలో కార్యసిద్ధి అపశకునం
కృ	పున	పు	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్రయో ౧౫ది వరకు పని కాదు. సొమ్మునష్టం
రో	పు	ఉ	వి	పూషా	ధ	రే	ధాత్రియో ౧౫ ది. లో కార్యమగును. నీళ్ల కుండలు కనబడును
మృ	ఆ	హ	అనూ	ఉషా	శ	అ	సౌమ్యయో ౧౬ది లో కార్యమగును సర్వ సౌఖ్యము
ఆ	మ	చి	జ్యే	ఆ	పూ	భ	ధ్వాంక్షయోగము కార్యహాని. దుఃఖ ప్రాప్తి
పు	పూఫ	స్వా	మూ	శ్ర	ఉ	కృ	ధ్వజయోగము ౨౭ ది. లో కార్యసిద్ధి వేశ్యాగమనము
పుష్య	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సయోగము లాభము
ఆ	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రయో, కార్యనాశనం చచ్చిన జంతువులు కనిపించును
మ	చి	జ్యే	అ	పూ	భ	ఆర్ద్ర	ముద్గరయోగము కలహము దుష్ట శకునము
పు	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రయో ౨౭ ది. స్త్రీ లాభము కమల దర్శనము
ఉ	వి	పూ	ధ	రే	రో	పుష్య	మిత్రయో ౨౭ ది. లో తీర్థ దర్శనము సన్మిత్రలాభము
హ	అనూ	ఉషా	శ	అ	మృ	ఆశ్రే	మానసయోగము కార్యలాభము
చి	జ్యే	ఆ	పూ	భ	ఆ	మ	పద్మయోగము ౧౫ దినములలో ఐశ్వర్యప్రదము
స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	పూఫ	లంబయోగము కార్య విలంబము అపశకునము
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతయోగము ద్రవ్యనాశనం అవమానం
అనూ	ఉషా	శ	అ	మృ	ఆ	హ	మృత్యుయోగము హాని సర్ప దర్శనము
జ్యే	ఆ	పూ	భ	ఆర్ద్ర	మ	చి	కాలయోగము అవమానము వృద్ధ బ్రాహ్మణ దర్శనము
మూ	శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	సిద్ధయో ౧౪ది లో పనియగును సువాసినీ దర్శనము
పూ	ధ	రే	రో	పు	ఉ	వి	శుభయోగము ౧౪ దినములలో పని యగును
ఉషా	శ	అ	మృ	ఆశ్రే	హ	అనూ	అమృత యోగము కార్యసిద్ధి వస్త్ర లాభము
ఆ	పూ	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	ముసల యోగము దుఃఖము
శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	మూ	గదాయోగము చెరుపు కలుగును
ధ	రే	రో	పు	ఉ	వి	పూ	మాతంగయోగము అశ్వ లాభము బ్రాహ్మణ దర్శనము
శత	అ	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	రాక్షస యోగము చెడ్డది మిత్ర కలహము
పూ	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	ఆ	చరయోగము దుర్వాక్య శ్రవణము
ఉ	కృ	పున	పు	జ్యే	మూ	శ్ర	స్థిరయోగము శుభాశుభ మిశ్రమము కత్తి కనిపించును
రే	రో	పుష్య	ఉ	వి	పూ	ధ	వర్ధమాన యోగము శివాదర్శనము ఉత్తమము

రాహు, గుళికకాలము యమగండములు సూర్యోదయము 6 గంటలకు అయ్యే దినములకు

వారములు	రాహు కాలము మొదలు	రాహు కాలము వరకు	గుళిక కాలము మొదలు	గుళిక కాలము వరకు	యమగండము మొదలు	యమగండము వరకు
ఆదివారము	4.30	6.00	3.00	4.30	12.00	1.30
సోమవారము	7.30	9.00	1.30	3.00	10.30	12.00
మంగళవారము	3.00	4.30	12.00	1.30	9.00	10.30
బుధవారము	12.00	1.30	10.30	12.00	7.30	9.00
గురువారము	1.30	3.00	9.00	10.30	6.00	7.30
శుక్రవారము	10.30	12.00	7.30	9.00	3.00	4.30
శనివారము	9.00	10.30	6.00	7.30	1.30	3.00

తారాబలము చూచుకునే క్రమము

జన్మనక్షత్రము లగాయతు నిత్య నక్షత్రము వరకు లెక్కపెట్టి 9చే భాగించగ మిగిలిన శేషం 1 జన్మతార 2 సంపత్తార, 3 విపత్తార, 4 క్షేమతార, 5 ప్రత్యక్తార, 6 సాధనతార, 7 నైధనతార, 8 మిత్రతార, 9 పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 24-6-8-9 తారలు మంచివి. 1-3-5-7 తారలు దుష్టములు అగును. కృష్ణ పక్షంలోను స్త్రీలకు తారాబలం ముఖ్యము. 7 తార మిక్కిలి దుష్టం.

చంద్రబలము చూచుకునే క్రమము

తన జన్మరాశి లగాయతు చంద్రుడున్న రాశి వర్కు గణన చేయ 1-3-6-7-10-11 రాసులయందు చంద్రుడుండగా శుభము చేయును. మిగతా రాసులయందు మంచిదికాదు. విశేషమేమనగా శుక్ల పక్షమున 2-5-9-రాసుల యందు కృష్ణ పక్షమున 4-8-12 రాసుల యందు చంద్రుడుండగ తల్లి కుమారుని రక్షించినట్లు చంద్రుడు మనలను రక్షించును. శుక్ల పక్షములోను పురుషులకు చంద్రబలము ముఖ్యము.

నవగ్రహములు ద్వాదశ స్థానములందు నుండునపుడిచ్చెడి గోచార ఫలములు

	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని	రాహువు	కేతువు
౧	స్థానచలనం	సౌజన్యం	ఖేదం	బంధం	గమనం	ఆరోగ్యం	ఆపద	భయం	భయం
౨	భయం	వ్యయం	వ్యయం	లాభం	ధనలాభం	భాగ్యం	హాని	కలహం	విరోధం
౩	సంపద	లాభము	లాభము	వ్యయము	ఆపద	సౌఖ్యము	సంపద	సుఖం	సుఖం
౪	మానభంగం	రోగము	శత్రుపీడ	శత్రుభయం	నాశనము	సుఖము	కుక్షిరోగం	మానహాని	మానహాని
౫	భయం	కార్యనాశనం	రిపుభయం	దారిద్ర్యం	సంపద	పుత్రలాభం	పీడ	ధనవ్యయం	ధనవ్యయం
౬	శత్రుక్షయం	ధనం	ధనలాభం	భూషణం	క్లేశము	మానహాని	ఐశ్వర్యం	సుఖము	సుఖము
౭	దేహపీడ	లాభం	కలహం	వ్యసనం	ఆరోగ్యం	క్లేశము	రాజదండం	భయము	భయము
౮	వ్యాధి	వ్యయము	భయము	సంతోషము	హాని	భయము	దుఃఖం	మృత్యువు	హాని
౯	భయము	వ్యాకులత	వ్యయం	దుఃఖము	ధనప్రాప్తి	ధనలాభం	వ్యాధి	సంతాపం	కలహము
౧౦	లాభం	లాభం	చలనం	సుఖం	హాని	హాని	దౌర్జన్యం	కలహం	కలహం
౧౧	ఆరోగ్యం	సుఖం	లాభం	శుభం	సంతోషం	సౌఖ్యము	లాభము	లాభము	ధనలాభము
౧౨	వ్యయం	దుఃఖము	వ్యాధి	వ్యయము	పీడ	లాభం	క్లేశం	హాని	హాని

శుభ కర్మలయందు విడువదగిన మహా దోషములు : దుష్టతిథి వార నక్షత్రయోగ కరణములు (విష్కం, అతిగం, శూల, గండ, వ్యా, వజ్ర, వ్యతి, పరి, వైధృ). దుష్టయోగములు, విష్టి, శకుని, చతు, నాగ, కింస్తు దుష్టకరణములు, సంక్రాంతి, ఆయన దినములు, పాపాక్రాంత దుష్టలగ్నములు, అష్టమ కుజుడు, షష్ఠ శుక్రుడు, పాపగ్రహ కర్తరి, జన్మలగ్న చంద్ర లగ్నములకు అష్టమ లగ్నము, షష్ఠాష్ట ద్వాదశముల చంద్రుడు, సగ్రహ చంద్రుడు, వేధక్రాంతలు, గ్రహణ తిథి నక్షత్రము, వర్జ్య దుర్ముహూర్తములు, తిథి నక్షత్ర లగ్న సంధులు, మహా పాతలు ఇవి విడువదగినవి.

అమృతాది యోగములు

	అశ్వి	భ	కృ	రో	మృ	ఆర్ద్ర	పున	పు	ఆశ్రే	మ	పుబ్బ	ఉప	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రే
ఆది	సి	ప్రఅ	అసి	సి	సి	సి	సి	సి	సి	మ	సి	అ	అసి	సి	సి	ఉ	మ	మ	అ	సి	అ	అ	మ	సి	సి	అ	అ
సోమ	సి	సి	మ	అ	అసి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	ప్ర	అ	మ	సి	సి	సి	ఉ	మ	అ	సి	సి	మ	సి	సి
మంగళ	అసి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	సి	సి	అ	సి	సి	సి	మ	అసి	ఉ	అ	సి	ప్రఅ	అ	సి	మ	మ	అ	సి
బుధ	మ	సి	అ	సి	సి	సి	సి	సి	సి	సి	అ	అ	మ	సి	సి	సి	అసి	సి	మ	అ	అ	సి	ప్రఅ	అసి	అ	సి	ఉ
గురు	అ	సి	మ	ఉ	మ	మ	అ	అసి	సి	అ	సి	మ	సి	సి	అ	సి	సి	ప్రఅ	సి	సి	సి	సి	సి	మ	సి	సి	సి
శుక్ర	అ	సి	సి	సి	సి	మ	సి	సి	మ	మ	సి	సి	అ	సి	సి	సి	సి	మ	అ	ప్రఅ	సి	మ	సి	సి	సి	సి	ఉ
శని	సి	సి	అ	అ	సి	సి	సి	సి	మ	అ	సి	ఉ	మ	మ	అ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	అ	మ	మ	ప్రఅ

అ - అమృతయోగము, సి - సిద్ధయోగము, అసి - అమృతసిద్ధయోగము, ఉ - ఉత్పాతయోగము, మ- మరణయోగము, ప్రఅ - ప్రబలారిష్టయోగము.

బల్లిపాటునకు ఫలములు

శిరస్సు- కలహము, ముఖము- బంధు దర్శనము, కను బొమ్మల నడుమ- రాజానుగ్రహము, పై పెదవి- ధన వ్యయము, క్రింది పెదవి-ధనలాభము, ముక్కు చివర-రోగము, కుడి చెవి- దీర్ఘాయువు, ఎడమ చెవి-వర్తక లాభము, నేత్రము- ఖైదు, గడ్డము- రాజదండనము, నోరు-భయము, కంఠము-శత్రుహాని, కుడి భుజము- ఆరోగ్యము, ఎడమ భుజము-స్త్రీ సంగమము, కుడి ముంజేయి- కీర్తి, ఎడమ ముంజేయి- రోగము, స్తన యుగ్మము- దోషము, ఉదరము- ధాన్య లాభము, రొమ్ము, నాభి-ధన లాభము, ప్రక్కలు- సుఖము, పాదము-ప్రయాణము, వీపు- శుభము, గోళ్ళు-ధన వ్యయము, లింగము-దారిద్ర్యము, జుట్టు కొన- మృత్యువు, ఈ ప్రదేశములయందు తొండ ప్రాకినను ఫలమిట్లేయని తెలియునది

కాకి శకునము

ఒక కాకి తీర్చినయెడల మంచిది. రెండు కాకులు తీర్చిన శుభ ఫలము, మూడు కాకులు తీర్చిన రాజ్య లాభము, తీర్చి కట్టనయెడల కష్టము, తీర్చక కట్టిన యెడల దైన్యమును కలుగును. పలుమారులు కట్టిన, తీర్చిన కార్య సిద్ధియగును. దూరము నుండి తీర్చెనేని ఆలస్యముగ కార్యసిద్ధి యగును. సమీపము నుండి తీర్చెనేని మేలుగలుగును. ఊరి నుండిగాని, యింటి నుండిగాని బయలు వెడలునపుడు కాకి తీర్చెనేని మేలుగలుగును. ఊరి ముందరగాని యింటి ముందరగాని ప్రవేశించునపుడు కట్టెనేని మేలుగలుగును. కాకి శకునమును గూర్చి మార్గ మధ్యమందు విచారింపనక్కరలేదు. ఊరి ముందరను ఇంటి ముందరను మాత్రమే కాకి శకునమును గూర్చి పరీక్షించవలయును. కాకులు మైథునమును చేయునపుడు నక్షత్రము వలె ఎర్రగ కనబడినయెడల ౬ మాసములలో మరణముగలుగును. తద్దోష పరిహారార్థము శాంతి చేసికొనవలయును.

స్త్రీకి సుడి వలన కలుగు శుభాశుభము

నుదురు మీద సుడి యుండిన పరగృహమున చాకిరి చేయును. కంఠమునందు సుడియుండిన నిష్పుంతురాలు. ముఖమునందు సుడియుండిన విత౦తువగును. గడ్డమునందు- మీసమునందును, భుజములయందును, చెవులయందును వెంట్రుకలులేకుండిన స్త్రీ సర్వ సౌఖ్యములనుభవించును.

అధోముఖ నక్షత్రములు

భరణి - కృత్తిక -మఘ - విశాఖ - పూర్వాత్రయము -ఆశ్రేష మూల - వాపీ కూపతటాకాదులకు శుభము.

తిర్యఙ్ముఖ నక్షత్రములు

అశ్విని - పునర్వసు - హస్త - చిత్త - స్వాతి - అనూ రాధ - జ్యేష్ఠ - రేవతులు స్తంభప్రతిష్ఠాదులకు శుభము.

ఊర్ధ్వ ముఖ నక్షత్రములు

రోహిణి-మృగశీర్ష ఆర్ద్ర- పుష్యమి- ఉత్తరాత్రయం శ్రవణం-ధనిష్ఠ శత తారలు- వృక్ష లతా స్థాపనాదులకు శుభము.

3. యోనికూటము

అశ్విని శతతార లశ్వములు. భరణి రేవతులు గజములు. కృత్తికా పుష్యలు మేకలు. రోహిణి మృగశిర్షలు సర్పములు. ఆర్ద్రా మూలలు శునకములు. పునర్వసూ ఆశ్రేషలూ మార్జాలములు. మఘ పుబ్బ లెలుకలు. ఉత్తర ఉత్తరాభాద్రలు గోవులు. హస్త స్వాతు లెనుబోతులు. చిత్రా విశాఖలు పెద్ద పులులు. అనూ జ్యేష్ఠలు లేళ్ళు. పూషా శ్రవణములు కోతులు. ధనిష్ఠా పూర్వాభాద్రలు సింహములు. ఉషాభిజత్తులు ముంగిసలు. ఇట్లు యోచించి విరోధి జంతు నక్షత్రములు లేని స్త్రీ పురుషులకు వివాహము చేయవలయును. విరోధ జంతువులు : కుక్కలు లేళ్ళు. పాములు ముంగిసలు. సింహ గజములు. గుర్రము లెనుబోతులు. గోవ్యాఘ్రములు. ఎలుక లెలుకలు విరోధ జంతువులు.

ఇందు వధూవరుల నక్షత్రములు రెండును ఒకే గణమందున్నచొ అత్యంతానురక్తులై యుందురు. ఒకటి దేవగణములోనిది. రెండవది మనుష్య గణములోనిది అయిన ఎడల సామాన్యమైన అనురాగము గల వారగుదురు. ఒకటి రాక్షసగణం లోనిదై, రెండవది మనుష్య గణములోనిదైనను. దేవగణములోనిదైనను అశుభకరము.

ఉపయుక్త విషయములు

1. రజస్వల విషయమై దుష్ట తిథి వార నక్షత్రములు

శుభకార్య ప్రయత్నములు నెఱవేరును. శుభములలో పాల్గొనుట జరుగును. అధికారుల ఎత్తుగడలు మనస్సంకోచమును కలుగ చేయుచున్నను బుజా ప్రవర్తనచే వాటిని వమ్ముచేసి పరిశంసలను పొందవచ్చును. కళాశాలా ప్రవేశమున కొలది యాటంకములు కలుగును. అయినను స్నేహితుల అండవంతలపై కృతకృత్యులు కాగలరు. భాద్రపదమున విద్యుద్రంగమున పనిచేయువారలు బహుజాగరూకతతో నుండుట మంచిది. సహాయము చేయగలమన్నవారు చెయలేక పోవుటయేగాక శిరస్సుపై చెయిపెట్టకుండగా చూచుకొనుట మేలు. ఇంటబయట పెద్ద, చిన్న పేచీలు వచ్చుచున్నను నియమ ప్రవర్తన వలన అవి వమంత తామె నశించుటకు కొలదికాలము పట్టును. వెడచెయు పదార్థములను విసర్జించుట మేలు. కత్తులు మున్నగువానితో జాగ్రత్తగ వ్యవహరించు చుండవలయును. ఆశ్వయుజమున పంటలు సరిగా చేతికి రానందున దిగులు హెచ్చును. ఒక్కొక్క సమయమున ఆలుబిడ్డలు మాట వినిపించుకొనుటకు విముఖులుగా నుందురు ఒక్కొక్కమారు సంసారమున కొంచె మానందము కలిగినను మనస్సులో తృప్తియుండదు. అధికారులు కార్యభారమును వీరిపై మోపుటకు వెనుకంజవెయరు. సెప్టెంబరు ఫలితాంశములు అంత తృప్తిగా నుండనోపును. అనేకరంగముల కృషి చెయుచున్నను ఫలము స్వల్పశాతము లభించును. కార్తికమున వ్యాపారములకు ఆటంకములు కలుగు ననిపించుచున్నది. నిరంతర శ్రమచే మనస్సు చికాకుగనుండును. బదిలీలు కోరకుండుట మేలు. పంటలో మిగులు తక్కువ. ఉద్యోగులు మన్ననను పొందుట కష్టము. ఎవరెమన్నను తొందరపడ ఎదుర్కొనకూడదు. చేయని అకార్యములు ఆరోపింపబడుచు నొత్తిడి చేయగలవారు లేకపోలేదు. ఒంటరి జీవితము వే సుఖము ఐడయువచ్చునపించును. మార్గశిరమున పరుల పరమాన్నమునకు ఆశపడవద్దు శత్రువుల విజృంభనము ఎరాకు పుట్టించవచ్చును. కృషికి తగిన ప్రతిఫలం పొందలేక పోవచ్చును. అధి వ్యాధులు కలుగునని పించు చున్నది. ఔషధము మధ్య మధ్య యవసరము. పరులు విమర్శించుట వలన పలుకుబడి తగ్గును. పౌషమున అనవసరమగు ఖర్చులు మీదబడుట వలన ధనమునకై కటకటలాడుదురు. ఇంట బయట పేచీలు ఎక్కువగుటవలన మౌనము మేలనిపించును ఒంటరితనమున జీవితము సుఖమనిపించును. శ్రద్ధతో ప్రతికార్యమును, ప్రత్యంశమును జాగ్రత్తగ మాచి చేయుచుండవలెను. ఇతరులతో తలపడుట హానికల్గును మాఘమున పరుల ప్రాపు గగనకుసుమము వంటిది. మనుగడను భారముగనుండును. ఫాల్గునమున కొంతవరకు నయమనిపించును బహుళమున కొంతలో కొంత నయమనిపించును. కృషికి తగిన ఆనందము పొందవచ్చును. 2-9-15-22-26 తారీఖులు, ఆది, మంగళ, శుక్రవారములు ప్రశస్తం. కృత్తిక వారలకు వత్సరమంతా గురుడు పాపి 14-3-91 లగా ఆ వత్సరం శని పాపి. ఉగాది ల 6-10-90 రాహువు పాపి, వత్సరమంతా కేతువు శుభుడు– రోహిణి వారలకు వత్సరమంతయు గురుడు పాపి. వత్సరమంత శని, రాహు, కేతువులు శుభులు మృగశిర వారలకు [illegible] 7 90 లగా ఆ వత్సరం గురుడు శుభుడు. ఉగాది లగా 6-8-90కు తిర్గి 8-11-90 ల 14-7-91కు శని పాపి. 6-10-90 లగా ఆ వత్సరం రాహువు పాపి. వత్సరమంతా కేతువు పాపి శనిజపం, ఈశ్వరాభిషేకం చెయించుకొనుము



మిథునము:– సౌరగోచారము (మిథున మాసములో పుట్టిన వారికి)

చాంద్రగోచారము (మృగ 3-4 పా. ఆర్ద్ర 4 పా. పునర్వసు 1-2-3 పా.

ఆదా5, వ్యయ 5 రాజ 3, అవ 6

వత్సరాది ప్ర. ఆషాఢ బ. ౧3 శుక్ర 20-7-90కు జన్మమున గురుడు సువర్ణమూర్తి. అర్థశుభుడు. తదాద్యావత్సరం ద్వితీయమున గురుడు సువర్ణమూర్తి. పూర్తి శుభుడు. వత్సరాది ప్ర. జ్యేష్ఠ బ ౧౨ శ్రీ బుధవారం 20-6-90కు అష్టమమున శని తామ్రమూర్తి పాపి, శ్రమకారి, తదాది మార్గశిర బ ౧3 శుక్రవారం 14-12-90కు వక్రించి సప్తమమున శని లోహమూర్తి పాపసముడు తదాద్యావత్సరం బుజాగతితో అష్టమమున శని సువర్ణమూర్తి అర్థశుభుడు. వత్సరమంతా 8, 2 రాశులయందు రాహుకేతువులు సువర్ణమూర్తులు అర్థశుభులు. వేధ గోచారముచె 4-8-90ల 15-10-90కు తిర్గి 15-1-91 లగా. ఆ వత్సరం గురుడు శుభుడు. వత్సరమంతా శని శుభుడు. వత్సరమంతా రాహువు శుభుడు 2-6-90 లగా 8-2-91కు కేతువు పాపి. ఇట్లు విచారణ చేయగా ప్రతి ప్రయత్నమునకు అనేక ఆటంకములు గోచరించుచున్నను వ్యయ మధికమగుచున్నను తుదకు కృత కృత్యత నొద్దించును ప్రయాణ ఒత్తిళ్ల వలన ఆరోగ్యము సామాన్యముగ నుండును. తరచు మానసిక దౌర్బల్యము కలుగుచుండును. వివాహాది మంగళ కార్యప్రయత్నములు కొనసాగుచుండును చైత్రపక్షమున అధికారుల ఒత్తిడి ఎక్కువగును. వ్యవసాయదారులకు పంటలు అమితానందమును కల్గించుట కష్టము. వ్యయ ప్రయాసలు మెండుగా నుండును. అనుకోని పాలపడి మౌనము

కర్కాటకం:– సౌరగోచారము (కర్కాటక మాసములో పుట్టినవారు)
చాంద్ర గోచారము (పున 4 పా. పుష్యమి 4, ఆశ్రేష 4 పాదములు)
ఆదా 14 వ్య 2 రా.పూ. 6 అవ 6

వత్సరాదిప్ర ఆషాఢ బ ౧౩ శుక్రవారము 20-7-90కు వ్యయమందు గురుడు లోహమూర్తి. పూర్తి పాప తదాద్యావత్సరం జన్మమున గురుడు లోహమూర్తి. అర్ధశుభుడు వత్సరాది ... బ ౧౩ బుదవారము 20-6-90కు సప్తమమున శని. సువర్ణమూర్తి. అర్ధశుభుడు తదాది ... శుక్ర 14-12-90కు వక్రించి షష్ఠమున సువర్ణమూర్తి పూర్తి శుభుడు తదాద్యావత్సరం ... సప్తమమున శని. రజతమూర్తి అర్ధశుభుడు వత్సరమంతయు రాహుకేతువులు 7 1 ... లోహమూర్తులు పూర్తి పాపులు. వేదగోచారముచే 15–10–90 లగా 15–1–91 వరకు గురుడు ... వత్సరమంతా శని శుభుడు. వత్సరమంతా రాహువు శుభుడు. ఉగాది లగా 2 6-90కు కేతువు పాపి ... విచారణ చెయుగా వీరికి క్రియాపలము కరతలామలకమువలె నుండి దుర్లభమగు ... మెండుగానున్నను ప్రజాడంబరము హెచ్చుగా నుండును. విద్యార్థులు కృష్ణానుకూలముగా ... నుత్తీర్ణులు కాగలరు వ్యవసాయదారులకు లాభము. గగన పుష్పము అనె సందెహము కొంత మందిలో కనబడును. చైత్రమున బహు వ్యయ ప్రయాసలతో ... పూనికతో చేయుచున్నను ... తలచిన దొక్కటియు అయినది ఒక్కటిగా నుండును ఇతరు ... యనుకొనుచున్నను ఆరోగ్యమే మహ భాగ్యముగాన దానిపట్ల శ్రద్ధ యవసరము. శత్రువులు సమయమునకై నిరీక్షించుచున్నను శ్రీరామ కరుణా కటాక్షలబ్ధ ప్రసాద మహిమచే మిమ్ముల కన్నెత్తి చూడజాలరు వివాహాది మంగళ కార్యములజెయ సుప్రహాత లాగుచున్నను కొంతకాలం విలంబనము తప్పదనిపించు చున్నది. విద్యార్థులు మెలకువతో ప్రవర్తించవలసిన తరుణమిది. వైశాఖమున పూర్వార్ధములో నెన్ని ఢక్కామొక్కలు తినుచున్నను బహుళము రావడానికుండునె చెప్పవలసి యున్నది. పరుల అంపకముతో ప్రాపును పొందగలరు. అదునుకు అపద్బాంధవముగా ఉపకొనె వారుందురు. వ్యవసాయమున అంతో యింతో యెంతో మిగులు కనబడుట వలన సంతృప్తి సంతోషము కలుగును. శుభకార్య పరంపరలో పాల్గొనుటచె కొంత అలసట, వ్యయము, సంతోషము కలిసి కలగూర గంపవలె దినము సాగుచుండును. అలుబిడ్డలు ఆజ్ఞ నుల్లంఘించరని తెలుప వచ్చును జ్యేష్ఠమున ... పూర్వకముగా ప్రయత్నములు కొనసాగు చున్నను ఫలమునందుట కష్ట సాధ్యముగా నుండును వివాహాది ప్రయత్నములు కొనసాగు చుండును. శుభ కార్యములలో పాల్గొను సూచన లున్నవి ఆరోగ్యము మధ్యమముగా నుండును. ఆదాయమును మించిన ఖర్చు కనబడు చుండును. పరీక్షా ఫలితములు మధ్యమముగా నుండును. ప్రయాణములలో జాగ్రత్త అవసరము. కరంటు పని చేయువారికి లాభసాటిగా నుండును ఆషాఢమున శత్రు విజృంభణమును అణచుటకై ప్రయత్నము సాగుచుండును. మధ్య మధ్య మనోభీతి కలుగుచుండును. ... ప్రయత్నములకు వ్యయ మగును. పరులను నమ్మి మోసపోవద్దు. కళాకారులకు సౌఖ్యముగా నున్నను ఆదాయమునకు మించిన ఖర్చు అగును. ఆరోగ్యము మెలుగా ఉన్నను చికాకు తప్పదు వ్యాపారస్థులు ముందు వెనుకలు చూచుకొనుచు సాగుట మేలు. కొన్ని కొన్ని తావులలో మాటకు కట్టుబడి ఇబ్బంది పొందుటయు తటస్థించు తరుణములో స్నేహితుల సహాయముతో నొడిదుడుకులను తట్టుకొన గలరు ఉద్యోగులకు కోరిన తావులకు బదిలీలు అగుట కష్టము. శ్రావణమున వివాహాది ప్రయత్నములు పరిచయముల సహాయమున నెరవేరు సూచన లున్నవి. బదిలీలు అగుటకు సావకాశమున్నది. ఆరోగ్యము బాగుండును

అలుబిడ్డల ఆరోగ్యము బాగుండును. యువతుల వాక్కులు వమ్ము పోవలదు. వ్యాపారమున ... నుండు సూచనలున్నవి. బంధు సమాగమము వలన పరపతి పెరుగుటకు అవకాశ మున్నది. సేవక జనమును ఒకకంట కనిపెట్టుచుండవలయును. భాద్రపదమున వ్యవసాయమున లాభము కనిపించును. ... వర్తకులకు మేలుగా నుండును. కళాకారులు పన్నె గాంచగలరు. సినీమాలలో పనిచేయు వారలకు ఇతోధికముగా నుండును. విద్యార్థులకు సెప్టెంబరు చాన్సు అనుకూలముగా నుండును. శత్రువుల అలజడి తగ్గు సూచనలున్నవి. కరంటుతో పనిచేయు వారికి కరంటు సామాన్లు ... గా నుండును. పరుల సహాయము పొందగలరు. మధ్య మధ్య మనస్సంకోచము వాటిల్లగలదు. ఆశ్వయుజమున రోజులు ... వచ్చుచున్నట్లుండును. సమవారితో స్నేహము లాభించును. పరీక్షా ఫలితములు రమారమిగా నుండును. కళాకారులకు ఇతోధిక లాభము కనిపించును. పశుసంపద వృద్ధినొందును. స్త్రీ సల్లాపము వలన మేలు సూచనలు కలవు. ఆడబిడ్డల ప్రేమకు పాత్రులగుదురు. కోరిన తావులకు సమీపములోనికి బదిలీలు అగుసూచనలున్నవి. సజ్జన సాంగత్యము లభించును. అపూర్వ దేవతా దర్శనము కలుగును. నూతన వస్తుంచుట మంచిది. పరీక్షలలో మెలకువ అవసరము. బహుళములో కొలది మేలుగాయుండును. ప్రయాణములు ఫలించగలవు. శుభ కార్యప్రయత్నములు కొనసాగుచుండును. పరీక్షల ఫలితములు రమారమి అమోదయోగ్యముగా నుండును. ఆదాయ వ్యయములు సమబలములో నుండుటవలన అవసరమునకు ధనమందుబాటులో నుండును. వైశాఖమున వలుకుబడి పొందుటకై చేసిన ఖర్చు సంతోషదాయకమగును. దేహంతో పబలముచే నారోగ్యము మేలుగానుండును. తరచు నిజబంధువులతో శుభ కార్యములలో తిరుగుచుండుటవలన రాబడినిమించి ఖర్చు కనబడగలదు. పరీక్షా ఫలితములు సుమారుగా నుండనోపు. వ్యయమున మిగులు కనబడుటచే ప్రమోద మనస్కులై వరువు విడుచుండుట తగదు. నూతన వ్యాపారమున మేలు కనిపించును. నూతన వస్త్రాభరణాలతో ప్రకాశవంతముగానుందురు. అలుబిడ్డల ప్రాపుపొందుటకు యోచింతురు. జ్యేష్ఠమున ఉద్యోగులు కోరిన తావులకు బదిలీలు వ్యయప్రయాసలతో అగు సూచనలున్నవి. భార్యాబిడ్డలతో సంతసము పొందవచ్చును. వ్యవసాయ ప్రయత్నములు మందముగా కొనసాగుచుండును. క్రియాకలాపములు సుమారుగా సక్రమముగా నెరవేరుచున్నను మనస్సంకోచము వలన అప్పుడప్పుడు భయభ్రాంతులగుదురు. కళాశాలా ప్రవేశము మధ్యమ తరగతిలో నుండును. ఆషాఢమున పరుల తియ్యని మాటలకు లొంగరాదు. వివర్శతో గూడిన కార్యాచరణమును చేపట్టనగును. తొలకరి రోజులు ధనమున కిక్కట్టుగా నుండనోపు. కుచేల వస్త్రధారణనుబట్టి లేమినిగుర్తించరు. ప్రయాణములు ఫలించుట అరుదు. పరులతో వృష్ణశాదనాద్దంత భంగ'అన్నట్లు మాట్లాడుటచే బయట విరోధము రావచ్చును. నమ్మినబంటులే గోతులు తీయయత్నింతురు. పరుల పరమాన్నమునకు నాశించక నింటచారుతో భుజించుట మేలనిపించును. శ్రావణమున శుభా శుభ మిశ్రమముగా నుండును. రావలసిన మొత్తములలో గొంతమైనను చేతికందును. ఇంట బయట పేచీలు తలయెత్తుచున్నను వాక్చాతుర్యముచే వాటినణచుటకు యత్నించి కృత కృత్యులగుదురు. స్త్రీ సల్లాపము, పుత్ర వాత్సల్యము చూపగలరు. ప్రయాణములలో ప్రమాదములు తప్పుగొనకలవు. పూర్వము కంటె నారోగ్యము మేలనిపించును.

స్త్రీ జనాదరణతో నన్నింటిని మంచి సుఖముగా కాలమును ననుసయించగలరు. భాద్రపదమున బదిలీలపై చేయు ప్రయత్నములు ఫలింపగా ప్రత్యక్షముగా నుండును. పరులు ప్రేమాతిశయముతో పలుకగలరు గాని ఫలితాంశమున రిక్త హస్తముల జూపుదురు. సెప్టెంబరు ఛాన్సు పరీక్షలు కరతలామలకముగ నుండును. అధికారుల ఒత్తిడి తగ్గు సూచనలున్నవి. ఆరోగ్యము పూర్వముకంటె బాగుండును. స్వబుద్ధి ప్రమాణముతో ప్రవర్తించిన ప్రజామోదమును పొందవచ్చును. ఆశ్వయుజమున వ్యవసాయమున ఖర్చు మెండుగానుండును. రాబడికంటె వ్యయము మిన్నయని యనవచ్చును. సాటివారితో సమముగానుండ తొట్రుపాటు తగదు. దేవతాదర్శనమునకై మనము ఉవ్విళ్ళూరుచుండును. మంగళ కార్యములతో పాల్గొనుటయునుండును. వాతివాడితనమున భంగమనోరథులగుటయు, విమర్శకులకు గురియగుటయు తటస్థించును. శత్రువుల విజృంభణమును వాక్చాతుర్యమున నరికట్టకలుగుదురు. కార్తికమున పంటనుచూచి పరవళ్ళు త్రొక్కవలదు. ఋణభారమును తలచి భయపడవద్దు. స్నేహ బృందము ప్రత్యక్షముగా సహాయపడకున్నను పరోక్షమున మేలు చేయ యత్నించును. గతమునందలి వాగ్దానములను తలచిన అక్కరకువచ్చుట కష్టము. బహుళమున కొలది మేలనిపించును. బంధు సమాగము ఆశాజనకముగా నుండును. ఎంత ఇరకాటములో నున్నను ఆలుబిడ్డల ప్రేమను పొందవచ్చును. మార్గశిరమున నూతన మాలాలంకరణములతో చూపరుల కానందమును కల్గించగలరు. 'పరవశం దుఃఖము'ను ఆర్యోక్తిని మరవకుడు. ఒకప్పుడు ఇతరులకు వాక్పారుష్యమును తోంచవచ్చును. మాటలు తగ్గించుటవలన ఫలిత మాసన్నమగును. అక్టోబరు ఫలితాంశములు కొంతవరకు ప్రమోదమును పుట్టించును. శుభకార్య పరంపరవలన ఆరోగ్యము అంతంత మాత్రముగనేనుండును. పౌషమున మంచి చెడులు సమబలముగా నుండుటవలన చెడును విడిచిపెట్టుటకు ప్రయత్నింపుడు. అరచేతిలోని తేనె కొఱకు వాసించిన ప్రయోజనదూరులగుదురు. వహౌనమువలన మానము కాపాడుకొనవలసియుండును. అవసరములకు ధనమందుట కష్టము. వ్యవసాయమంతంత మాత్రముగనే యుండును. మాఘమున అన్ని విషయములలో జాగరూకత యవసరము. అందని ద్రాక్షపళ్ళకై అర్రులు చాచుటతగదు. అధికారుల మన్నన పొందుట కష్టము. ఆలసట త్రిప్పట అధికమగును. ఇంట బయట పేచీలు అధికమగును. ఫాల్గుణమున క్రమేపియు ఒత్తిళ్ళు సడలగలవు. మంచి పరిణామములు జరుగును. అన్నింటను ఆసక్తి పెరుగును. కాయకష్టములకు సహించవలయును. మానసిక స్థైర్యము చిక్కును. ఆలుబిడ్డల అండదండలతో సుఖము అనుభవించగలరు. ఈ రాశివారలకు 3-10-16-23-27-29 తేదీలు, సోమ, బుధ, శనివారములు ప్రశస్తములు. ఆర్ద్రవారలకు వత్సరమంతా గురుడు పాపి. 6-8-90లగా 8-11-90కు శనిపాపి. వత్సరమంతా రాహువు శుభుడు. వత్సరమంతా కేతువు శుభుడు. పునర్వసువారలకు వత్సరమంతా గురుడు పాపి వత్సరమంతా శని శుభుడు. వత్సరమంతా రాహు కేతువులు శుభులు. సుందరకాండ పారాయణ మేలు చేయును.

పదవులను పొందగలరు. కార్తీకమున వ్యవసాయము కొలది శాతము తగ్గినను సంతోషదాయకముగా నుండును. వివాహాది మంగళ కార్యములు నెరవేరు సూచనలున్నవి. వివాహాది శుభకార్యములలో భాగము పంచుకొనగలరు. ఆరోగ్యము బాగుండును. వర్తకమున లాభము కనిపించును. సినీరంగములో పనిచేయువారికి మేలుగానుండును. క్రయ విక్రయములలో లాభము కనిపించును. తక్కువ వారితో స్నేహము వలన మోసము జరగవచ్చును. శత్రువుల యలజడిని అణుచుటకై విశేషకృషి యవసరమని పించినను పరాశ్రయమును పొంది లాభమును పొందగలరు. మార్గశిరమున క్రయవిక్రయములలో తొందరపాటు కూడదు. వ్యవసాయమున నష్టముండక పోవచ్చును. విద్యార్థులు విశేషముగా కృషి యొనర్పవలయును. కరంటుతో పనిచేయు వారు తగుశ్రద్ధతో మెలగవలెను. సినీరంగములో పనిచేయువారికి లాభము పూర్వముకంటె తగ్గును. నూతన వస్త్రాభరణ లాభముండును. మధ్య మధ్య మనస్సున భీతికలుగు చుండును. పదవులలో నున్నవారికి మధ్యమముగా నుండును. పౌషమున బంధు సమాగమము. అధికారుల ఒత్తిడి శక్తి యెక్కువగ నున్నను మనోధైర్యముతో కాలము గడపగలరు. శత్రువుల అలజడి వలన మానసిక దౌర్బల్యమతిశయించును. అయినను పరుల అండదండలు లభించుట పూజ్యము. వ్యవసాయమున ఖర్చులు మెండుగా నుండును. క్రయ విక్రయములకు సమయమునకై నిరీక్షించ వలసి యుండును. ఇంట పాడియు, పంటయు తక్కువగుచుండును. ఆలుబిడ్డలను నమ్ముట వలన మానహానియు కలుగుచుండును. మాఘమున విద్యార్థులు విశేషముగ కృషి యొనర్పవలయును. ఇంట బయట పేచీలు తలయెత్తగలవు. అధికారుల ఒత్తిడి యెక్కువగా నుండును. వ్యయ ప్రయాసలు మెండుగా నుండును. ఆరోగ్య విషయమున శ్రద్ధయవసరము. వ్యవసాయము కలసి వచ్చునట్లుండును. పరుల నాశ్రయించి పలురీతుల మోసపోకుడు. ఫాల్గునమున తక్కువ వారితో స్నేహము వ్యసన హేతువు. వ్యవసాయమున లాభము కనబడును. సినీరంగములో వార్కి యెదురుపాటు ఎక్కువగా ఉన్నను లాభము కనిపించును. పరీక్షలలో మెలకువ అవసరము. సాటివారిని నమ్మి అప్పులుపాలు కావద్దు. ధనలాభముతో వత్సరాంతము సుఖమయముగా నుండును. ఈ రాశివారలకు 4–11–17–24–28–30 తేదీలు, ఆది, మంగళ, గురు వారములు ప్రశస్తములు. పుష్యమి వారలకు : వత్సరమంతా గురుడు పాపి. వత్సరమంతా శని శుభుడు. వత్సరమంతా రాహుకేతువులు శుభులు.

ఆశ్రేష వారలకు 2–7–90 లగా. ఆ వత్సరం గురుడు శుభుడు. వత్సరమంతా శని శుభుడు. వత్సరమంతా రాహువు శుభుడు. వత్సరమంతా కేతువుపాపి.



సింహం సౌరగోచారము (సింహ మాసములో పుట్టిన వారికి)

చాంద్రగోచారము (మఘ 4 పా. పూర్వ 4 పా. ఉత్తర 1 పా)

ఆదా 2, వ్యయ 14, రాజ 2, అవ 2

వత్సరాది ప్ర. ఆషాఢ బ ౧౩ శుక్ర 20–7–90కు లాభమున గురుడు. సువర్ణమూర్తి పూర్తి శుభుడు. తదాద్యావత్సరం వ్యయమందు గురుడు సువర్ణమూర్తి. అర్ధశుభుడు. వత్సరాది ప్ర. జ్యేష్ఠ బ ౧౨ బుధవారం 20–6–90కు ఆరింట శని రజతమూర్తి పూర్తిశుభుడు. తదాది మార్గశిర బ ౧౩ శుక్రవారం 14–12–90కు వక్రించి పంచమమున శని తామ్రమూర్తి సామాన్యుడు. తదాద్యావత్సరం ఆరింట శనిలోహమూర్తి సామాన్యుడు. ఈ వత్సరమంతయు రాహు కేతువులు 6–12 రాసులయందు సువర్ణమూర్తులు అర్ధాధిక శుభులు. వేధగోచారముచే 20–7–90 లగా ఆవత్సరం గురుడు శుభుడు. వత్సరాది ప్ర. 20–6–90కు తిర్గి 14–12–90 లగా ఆవత్సరం శనిపాపి. వత్సరమంతా రాహువు పాపి. కేతువు పాపి. ఇట్లు విచారణ చేయగా వీరికి సంవత్సర ప్రథమపాదములో ప్రజలు పట్టముగట్టినట్లు పలుకుచున్నను పిమ్మట ఫలితము కనుబడునా అనిపించ గలదు. ఆరోగ్యము మేలుగా నుండును. ప్రజల పలుకుబడులకై తరచు ప్రాకులాడు చుందురు. ప్రజావాగ్దానాలు పొందుటకై ప్రజలను పలుసార్లు విసిగించగలరు. వ్యవసాయదారులకు తొలకరికంటే పైరులు మేలుగానుండును. కృష్యనుకూలముగ విద్యార్థులు ఉత్తీర్ణులు కాగలరు. చైత్రమున వివాహాది మంగళకార్య ప్రయత్నములు సానుకూలము కావచ్చును. ధనరాబడి మీద మానహానిని గుర్తించలేరు. ప్రజలపలుకుబడిలో గల అంతరార్థమును నిర్వర్తించుటకై పూనుకొని తిల్లమొగము వేయుదురు. వ్యయమును మించిన ఆదాయముతో భావిహాని గుర్తించని పరిస్థితియు గలుగును. ఆరోగ్యము బాగుండును. విద్యార్థులకు పరీక్షలు సులువుగా నుండును. వ్యవసాయదారులకు కలసి వచ్చుసమయమిది. కరంటుతో పనిచేయు వారలకు మేలుగా నుండును. సినిమాలో పనిచేయువారలకు, ఎదురు దెబ్బలు కనుబడుచుండును. వైశాఖమున ప్రజావలంబనము ఉందని స్వతంత్ర ప్రవర్తనకూడదు. శత్రువుల విజృంభనముచే మానసిక దౌర్బల్యం హెచ్చును. ఇంట, బయట చిన్నపెద్ద పేచీలు రాగలవు. తమ మిత్రువె శత్రువులగుట తథ్యము. సుమతీ అనుసూక్తిని విస్మరించవద్దు.

అలసట వ్యయము హెచ్చుగానుండును. మధ్యమధ్య ఔషధ అవసరమగు మండును. పరీక్షా ఫలితములు సుమారు శాతము నాశ్రయించును. వర్తకులు ముందువెనుకలు చూచుకుని విజృంభించక సాగించుటమేలు. ఉద్యోగులు బదిలీలు కోరక యథాప్రకారమున నుండుటమేలు. జ్యేష్ఠమున వివాహాది మంగళకార్యములు నెఱవేరును. వ్యవసాయమున పనిచేయు వారలకు. కరంటులో పనిచేయువారలకు మధ్యమముగా నుండును వర్తకులకు శుక్లముకంటె బహుళములో లాభదాయకముగ నుండును. కళాకారులకును రాబడాయకముగ నుండును. బదిలీ ప్రయత్నములు నెరవేఱగలవు. విద్యార్థులకు ఉత్తీర్ణత రమారమిగనుండును లోహము, ఇనుము వర్తకులకు మేలుబంతిగానుండును. యత్నీకృత కార్యము విలంబమయినను స్నేహితుల సహాయముతో నెఱవేర్పగలరు. రాజకీయ వ్యాపారములో జయంపొందవచ్చును ఆషాఢమున ఆడంబరములకై అమితముగా ధనవ్యయము కాగలదు. వ్యవసాయమున కలసి వచ్చు సూచనలు కలవు. నిరంతర ప్రయాణముల వలన మనస్తాప మతిశయించును. భార్యాపుత్రుల ఆరోగ్యమున అందోళన మతిశయించును. ప్రజలలో రాజకీయముగా పలుకుబడి ప్రబలును. క్రయవిక్రయములతో లాభము వచ్చుసూచనలున్నవి. బంధుమిత్రులతో ఆనందముగ నుండగలరు. దైవభక్తితో కాలము నానందముగ గడుపగలరు. విద్యావ్యాసంగము నితోధికముగ నుండును. కోర్టు వ్యవహారములు వాయిదాలు వేయించుకొనుటమేలు. శ్రావణమున మధ్య మధ్య మనస్సుమితముగా లేనందున వ్యయమధికముగా నుండును. స్తంభించిన కోర్టు వ్యవహారములు ప్రయోజనాత్మకముగ నుండును. ఆలుబిడ్డల అండదండలుండుట వలన సౌఖ్యము చేకూరును. వివాహాది మంగళకార్యములలో కృతకృత్యులగుదురు. విద్యార్థులకు పరీక్షా ఫలితములు సంతోషజనకముగా నుండును. శత్రువుల యలజడి పీడగా మారినప్పటికి సుహృజ్జనుల స్నేహమువలన సుఖవంతముగా పరిణామంచెందును. భాద్రపదమున స్తంభించిన బదిలీ ప్రయత్నములు కదిలేసూచనలున్నవి. మానవతకు ప్రతీకగా మాటను పోషించు కొనుటకై నియమానుసారముగ నుందురు. పరీక్షా ఫలితములు సంతోషజనకముగా నుండును. సంగీత సాహిత్య గోష్ఠిలో తరుచు పాల్గొనుచుందురు. రాజకియ వ్యవహారములలో నెటువైపునకు మ్రొగ్గక ధర్మబద్ధులగుటచే జయ సూచనలున్నవి. వ్యవసాయదారులకు కృషి సంతోషవంతముగా లాభదాయకముగానుండును. ప్రయాణములలో చోరుల నుండి నేర్పుతో తప్పుకొనగలరు. ఆశ్వయుజమున సంగీత సాహిత్య గోష్ఠుల వలన మనోరంజకముగా నుండును. నియమోల్లంఘనకై యత్నించి భంగపడి సుఖముగా కాలమును గడుపగలరు. కోర్టు వ్యవహారములలో ఇంట బయట నున్న పేచీలలో భయజనకముగా ఉన్నను సత్పురుష సహకారముతో కైవశము చేసుకొనగలరు. నిర్దిష్ట కార్యాచరణకు జాప్యము కలుగుచున్నను తోటి స్నేహితుల వాక్చాతుర్యముతో ధన లాభముతో పాటు యత్నీకృత కార్యము సఫలమగును. కార్తీకమున క్రయ విక్రయములలో శ్రమలేకుండగ ధనలాభమును పొందగలరు. వినోద కార్యక్రమములో పాల్గొని సరస సల్లాపములు సౌఖ్యదాయకముగా నుండును. ఇంట బయట పేచీలుతప్పవు. అపూర్వపుణ్యతీర్థ దర్శనముచే ధనవ్యయం. బంధు మిత్ర దర్శనమునకై నిరీక్షింతురు. మార్గశిరమున రాజకియములయందు శ్రమగనుండును. దైవభక్తి కలిగి, సద్గ్రంథ పఠనముచె మనస్తృప్తిగ నుండును క్రయ విక్రయములందు జాగ్రత్త యవసరం. వ్యవసాయ రంగమున అకస్మికమగు మార్పులు రాగలవు కరంటు పనివారలకు విశేషశ్రమ పౌషమున తల్లిదండ్రులతో విరోధపడుట మంచిదికాదు. పెచీలలో ఒక స్త్రీ సహాయము పొందగలరు. వాహనములకై ఖర్చు పెట్టుట తగదు. అప్పుకొరకు శ్రమపడి సాఫల్యము నొందగలరు. విద్యార్థులు కృషి చేసిన కృతార్థులగుట సావకాశమున్నది. మాఘమున వివాహాది మంగళ కార్యములు ప్రయత్నము వలన సిద్ధించును. వివాహ సంబంధములు దూరప్రదేశమునకు వెళ్ళుట మంచిది. ఆరోగ్యము మెలుగా నుండును. ఫాల్గునమున విద్యావంతుల స్నేహము వ్యసనముగా నుండు సూచనలున్నవి నూతన వార్తా శ్రవణము పీడ కలుగును. వ్యవసాయమున ధనలాభము గోచరించుచున్నది. ఈ రాశివారలకు 5–12–18–25–29 తారిఖులు, సోమ, బుధ, శుక్ర వారములు ప్రశస్తం. మఘ వారికి 15–10–90 లగా 15–1–91 వరకు గురుడు శుభుడు. 20–6–90 లగా 14–12–90కు శని శుభుడు. వత్సరమంతా రాహువుపాపి. ఉగాది లగా 2-6–90 వరకు కేతువు పాపి పుబ్బ వారికి 14–8–90 లగా 15–10–90కు గురుడు శుభుడు. 20–6–90 ల 14–12–90కు శని పాపి వత్సరమంతా రాహువు శుభుడు. 12–6–90 లగా 8–2–91కు కేతువు పాపి. ఈ రాశివారలకు రుద్రాభిషేకము శుభమునిచ్చును



కన్య సౌరగోచారము (కన్యా మాసములో పుట్టిన వారికి)

చాంద్రగోచారము (ఉత్తరఫల్గుని 2-3-4 పా. హస్త 4 పా. చిత్ర 1-2 పా)

ఆదా 5, వ్యయ 5, రాజ 5, అవ 2

వత్సరాది ప్ర. ఆషాఢ బ ౧౩ శుక్ర 20–7–90కు రాజ్యములో గురుడు తామ్రమూర్తి పూర్తి పాపి.

తదాద్యావత్సరము లాభమున గురుడు తామ్రమూర్తి అర్ధశుభుడు. వత్సరాది ప్ర జ్యేష్ఠ బ ౧౨ బుధ 20-6-90కు పంచమమున లోహమూర్తి పూర్తి పాపి. తదాది మార్గశిర బ ౧3 శుక్ర 14-12-90కు వక్రించి అర్ధాష్టమమున శని రజతమూర్తి సామాన్యుడు. తదాద్యావత్సరం పంచమమున శని లోహమూర్తి పాపి. ఈ వత్సరమంతయు రాహు కేతువులు 5-11 రాసులయందు తామ్రమూర్తులు సామాన్యులు– వేధ గోచారముచే వత్సరాది ప్ర 20-7-90కు గురుడు శుభుడు. 20-6-90ల 14-12-90కు శని పాపి. వత్సరమంతా రాహు, కేతువులు శుభులు. ఇట్లు విచారణ చేయగా గతములో నెఱవేరని శుభ కార్య ప్రయత్నములు ఒక కొలిక్కి వచ్చినట్లు గోచరించగలవు. విద్యార్థులకు మార్చి కంటె సెప్టెంబరు ఛాన్సు అనుకూల మనిపించును. ఆర్థిక మాంద్యము వచ్చుచున్నట్లున్నను స్నేహ బృంద సహాయముతో నాహ్లాదమును పొందగలరు. చైత్రమున వివాహాది మంగళ కార్య ప్రయత్నములపై చేసిన ప్రయాణముల నలసత హెచ్చుగా నుండును. కోర్టు వ్యాపారములు చిన్న చిన్న పేచీలు తల యెత్తును. అయినను మౌనమే పాటించ నగును. వాయిదా వేయించినను మేలుగా నుండును. వ్యవసాయమున పురుగు మందులు మున్నగు వానికి విరివిగ ఖర్చు పెట్టవలసి యుండును. విద్యార్థులు పరీక్షలలో జాగ్రత్తగా నుండిన మేలుగా నుండును. యత్న కార్యసిద్ధిలో విలంబము గోచరించు చున్నది. పుణ్యక్షేత్ర దర్శనమునకు ఎదురు చూచుచుందురు. వైశాఖమున తల్లిదండ్రులతో పేచీలు పెట్టుకొనుట భావ్యము కాదు. లోగడ గల చిన్న తరహా పేచీలు మధ్యవర్తుల పరిష్కారముతో కైవశ మగును. చిన్న తరహా పేచీలు పరిష్కార మగుటచే సంతోషకరముగా నుండును. భార్యాపుత్రులు కలసి గట్టిగా నుండుటకై ప్రయత్నము చేయవలసి యుండును. వివాహములలో ఎక్కువగా పాల్గొనుట వలన ధన వ్యయ మధికముగా నుండును. విష జంతు బాధ తప్పించుకో గలరు. జ్యేష్ఠమున పలుకుబడి వలన పరుల సహాయం చేతురను భావముతో అలసటగా నుండక స్వయముగా నన్ని కోణముల నుండి చూచుకొనుట మేలు. నోటి దురుసుతనము తలసి రాదు. ప్రయత్నం లోకభీతి నుండి తొలగవచ్చును. యత్నీకృత కార్య విలంబము వలన మనస్తాప మతిశయించును. నీచ జన స్నేహముతో నుండుట వలన విశేషముగా ధన వ్యయమగును. ఆకస్మిక కలహములు, కోర్టు వ్యాపార చిక్కులు ఎక్కువగా నుండుటకు పరులుత్సాహముతో పురికొల్ప గలరు. ఆషాఢమున పరీక్షా ఫలితములు మధ్యమోన్నతముగ నుండును. రాజకీయములలో జయము కల్గును. తలచిన క్రయ విక్రయములలో లాభకరముగా నుండును. విద్యాగోష్ఠి మందముగా నుండును. సంగీత సాహిత్య సభలలో వినోద కార్యక్రమములలో పాల్గొని నూతన విశేషాంశముల గ్రహించ గలరు. కోర్టు వ్యాపారములను వాయిదా వేయుట మేలు. జననీ జనకులతో పరిహాసము లాడవలదు.వ్యవసాయమున్నఖర్చు లధికము. శ్రావణమున విద్యార్థులకు కళాశాలా ప్రవేశమునకు అనుకూలమైన సమయము. వివాహ ప్రయత్నము లదనపు బాధ్యతతో నెఱవేర గలవు.

ప్రజలలో పలుకుబడి యినుమడించును. అతి తమాషాగా విష జంతువుల బారి నుండి తప్పించుకొనగలరు. నూతన విషయములలోని రహస్యములను విద్యాగోష్ఠులలో సంగ్రహించగలరు. వాహన లాభము కల్గును. కుటుంబ సౌఖ్యము మేలు. భాద్రపదమున ఉద్యోగులు బదిలీలు కోరిన సమీప ప్రాంతముల పోవుటకై దక్షిణోత్తర సహాయములపై చేరగలరు. ప్రజలలో పలుకుబడి యినుమడించును. భార్యా పుత్రుల సౌఖ్యము లభించును. ఉద్యోగాభివృద్ధినందు కొందురు. అధికారుల మన్ననలను పొందగలరు. ఆరోగ్యము మధ్యమముగా నుండును. విద్యా వ్యాసంగ మభివృద్ధిని గాంచును. ఆకస్మిక శస్త్ర చికిత్స జరుగును. ఆశ్వయుజము వివాహాది మంగళ కార్యములకు వ్యయ ప్రయాస అధికమైనను తలవని తలంపుగా నెరవేరగలవు. అకస్మికముగ పుణ్య తీర్థ దర్శనమగును. సెప్టెంబరు ఛాన్సు అనుకూలముగ నుండును. రాజకీయ వ్యవహారములలో చలనము శుభప్రదముగ పరిణమించును. వ్యవహారపు చిక్కులు మందముగా కొనసాగుచుండును. అలసట ఎక్కువగా నుండును. కార్తికమున రాజకీయ వ్యవహారములలో నూతన వార్తా శ్రవణము మనోభీతి కలిగించుచుండును. విద్యారంగమున నూతన విభాగము సృష్టించి సంతృప్తి కలవారగుదురు. ఉద్దిష్ట కార్యములలో మాంద్యముగా నుండనోవును. శుభ కార్యములలో హితులతో ఆలోచించి చేయనగును. జననీ జనకులతో విరోధము పెంచుకొనుట భావ్యముకాదు. కుటుంబ సౌఖ్యము కలదు. మార్గశిరమున ఉద్యోగములకు ప్రమోషనులు రాగలవు. వేతనమభివృద్ధి చెందును. విద్యారంగమున పని చేయు వారలకు అభివృద్ధికి ఎక్కువ సావకాశము కలదు. వివాహాది ప్రయత్నములు తలవని తలంపుగా నెరవేరును. చిన్న తరహా పేచీలు. అంతకుమించిన పేచీలు మధ్యవర్తుల మాటలచే పరిష్కారమగును. పౌషమున కుటుంబ సౌఖ్యము కలుగును. ప్లీడరులకు మంచి అభివృద్ధిగ నుండును. డాక్టరులు చేబట్టిన కేసులు నెగ్గును. కిరాణా వర్తకులకు సామాన్య లాభము కలదు. కరంటులో పనిచేయు వారలకు మధ్యరకముగా నుండును. బంగారపు వర్తకులకు సామాన్యముగా నుండును. వ్యవసాయదారులకు ఫలించును మాఘమున. ఔషధ సేవచే ఆరోగ్యము బాగుపడును. కోర్టు వ్యాపారములు తికమకగా నుండును. కిరాణా వర్తకులకు లాభ శాత మెక్కువగ నుండును. దారాపుత్రాదులకు ఆరోగ్య భంగముచే ధన వ్యయ మగును. స్నేహితులు అదనులో ఆదుకొనరు. ఫాల్గునమున శుభ కార్య నిర్వహణ. వీధిలో పలుకుబడి. కుటుంబ సౌఖ్యము. దూర ప్రయాణము. రాజకీయములందు ఒత్తిడిగ నుండును అలు విద్వలతో కొద్దిపాటి కీచులాటగ నుండును. 1-6-13-19-26-30 తారీఖులు. మంగళ, గురు, శని వారములు మంచివి. పుర్గా సహస్రనామ స్తోత్ర పారాయణ మంచిది. ఉత్తర వార్కి 5-6-90 లగా 4-8-90 గురుడు శుభుడు. 8-11-90 ల 14-3-91కు శని పాపి. 6-10-90 లగా ఆ వత్సరం రాహువు పాపి. 8-2-91 లగా ఆ వత్సరం కేతువు పాపి. హస్త వారికి ఉగాది లగా 5-6-90 కు గురుడు శుభుడు. 6-8-90 లగా 8-11-90కు శని పాపి. వత్సరమంతా రాహువు శుభుడు. వత్సరమంతా కేతువు పాపి. చిత్ర వారికి 20-7-90 లగా ఆ వత్సరం గురుడు శుభుడు. వత్సరమంతా శని రాహువులు శుభులు. వత్సరమంతా కేతువు పాపి. లలితా జపం శ్రేష్ఠము.



తుల:– సౌరగోచారము (తులామాసములో పుట్టినవారికి)

చాంద్రగోచారము (చిత్త 3-4 పా. స్వా 4 పా. విశా 1-2-3 పా)

ఆదా2, వ్యయ 8, రాజ 1, అవ 5

వత్సరాది ప్ర ఆషాఢ బ. ౧3 శుక్ర 20-7-90 భాగ్యమున రజతమూర్తి. త్రిపాదాధిక శుభుడు. తదాద్యావత్సరం రాజ్యమున గురుడు రజతమూర్తి సామాన్యుడు. వత్సరాది ప్ర. జ్యేష్ఠ బ ౧౨ బుధ 20-6-90 కు అర్ధాష్టమమున శని తామ్రమూర్తి పాపి. తదాది మార్గశిర బ ౧3 శుక్ర 14-12-90కు వక్రించి తృతీయమున శని లోహమూర్తి అర్ధ- శుభుడు. తదాద్యావత్సరం. అర్ధాష్టమమున శని రజతమూర్తి సామాన్యుడు. ఈ వత్సరమంతయు రాహు కేతువులు 4-10 రాసులందు రజతమూర్తులు అర్ధ శుభులు. వేధ గోచారముచె వత్సరమంతయు గురుడు పాపి. ఉగాదిలగా 6-8-90 కు తిర్గి 8-11-90ం 14-3-91కు శని పాపి. 6-10-90 లగా అవత్సరం రాహువు పాపి. వత్సరమంతా కేతువు శుభుడు. ఇట్లు విచారణ చేయగా వ్యయ ప్రయాసలు,ఆరోగ్య మాంద్యము ఎక్కువగ నున్నను, తలపెట్టిన శుభకార్యములు నెఱవేరగలవు. వ్యవసాయమున ఆశించినంత మిగులు గోచరించుట కష్టము. విమర్శలు,అగచాట్లు మెండుగా నుండిశ్రమరోజులుగా కనబడు చుండును. విద్యార్థులు కష్టించి కృషి చేసిన బరాబరిగ నుత్తీర్ణులు కాగలరు. చైత్రము క్రయ విక్రయముల యందు తికమకలుగా నుండును. డాక్టరులకు మంచి రోజులుగ పరిణమించును.వ్యవసాయదారులకు లాభము చేకూరును.వర్తకులకు సామాన్యముగ నుండును. కరంటు ఉద్యోగులకు బదిలీలు అనుకూల స్థలములకు అగును. బహుళములో యత్నీకృత సాఫల్యము. గౌరవము. కుటుంబ సౌఖ్యము కల్గును. వైశాఖమున. అన్ని రంగముల యందు వ్యతిరేకత కల్గుచున్నను స్నేహితుల బలముతో వ్యతిరేకములు తగ్గును. రాయల్టీకు లక్షణముగా ప్రాక్టీసునందు మంచి పేరు వచ్చును. వ్యవసాయదారులకు పెట్టుబడికి తగిన ఆదాయము రాగలదు. ప్రయాణముల యందసంతృప్తి. ఆయాసము అలసట కలుగును. వాణిజ్యమునందు లాభ శాతము కనిపించును. బహుళమున యథోచితముగ నుండును. జ్యేష్ఠమున శత్రు జయం. అన్ని రంగముల యందు అనుకూల వాతావరణము కల్గును. కుటుంబమున దారాపుత్రాదులతో సౌఖ్యముగ నుందురు. ఆరోగ్య భంగము. ఉద్యోగమునందభివృద్ధి. కోరిన తావులకు బదిలీలు కలుగును. మాతృ వర్గమున క్లేశము కలుగును. డాక్టరులకు మంచి రోజులు. వ్యవసాయదారులకు కలసివచ్చు సూచనలు కలవు. బహుళములో శుభ కార్య ప్రయత్నములు కలసివచ్చును. ఆషాఢమున శత్రుజయం గౌరవము, బంధుమిత్ర దర్శనము, దైవభక్తి, విద్యా వినోదము కలుగును. కోర్టు వ్యవహారములు అనుకూలమగును. వర్తకులకు లాభ శాతము మిగులును. తల్లిదండ్రుల యందు భక్తి కలిగి యుందురు. విలాసములకై ధన వ్యయము వెచ్చించు. అపూర్వ దేవతా దర్శనము కలుగును. రాజకీయములలో తిర్గువారి గౌరవాదరములు లభించును. బహుళములో కొంచెం మందకొడిగ నున్నను కార్యసాఫల్యము కాగలదు. శ్రావణమున వ్యవహారములు అన్నియు జయప్రదముగ నుండును. దారాపుత్రాదులకు అనారోగ్యముచే బాధపడుదురు. ఆకస్మిక అపాయము ధన వ్యయం కలుగును. వాహనములు కొనుట. క్రయ విక్రయముల యందు లాభము. వ్యవసాయమున లాభము కలుగును. కొన్ని కొన్ని ప్రయత్నములకు ఆటంకములు కలుగును. బహుళములో శుక్లము వలె నుండును. భాద్రపదమున. రాజకీయ వ్యవహారముల జయం. నూతనముగ కలహము క్రయ విక్రయముల యందు లాభము. సంగీత సాహిత్య సభల యందు మన్నన. బంధు మిత్ర సందర్శనము. [illegible] సౌఖ్యము కలుగును బహుళములో. శైవభక్తి, యత్న కార్యజయము వ్యవసాయమున లాభము కలుగును మార్గమధ్యమున చోర భయం నుండి తప్పుకొనుట జరుగును. విచిత్ర వస్తు ప్రాప్తి కలుగును. ఆశ్వయుజమున ఆరోగ్య భంగము. రాజకీయములందు వ్యతిరేకత గోచరించుచున్నది ధన వ్యయము. ఆకస్మిక కలహములు వ్యవహారముల యందు మందకొడి. విష జంతు సందర్శనము. యత్నీకృత కార్యభంగము కలుగును. బహుళమునలో అన్ని రంగముల యందు అనుకూల పరిణామములు కల్గును. ఆరోగ్యము మేలుగ నుండును. కుటుంబ సభ్యులతో

స్నేహముగా నుండురు. కార్తీకమున మనో చాంచల్యము కలుగును. వ్యవహారపు చిక్కులు, ధన వ్యయము అగును. స్త్రీ సౌఖ్యము. వాహన ప్రాప్తి. సద్గ్రంథ పఠనము, క్రయ విక్రయములందు లాభము. నూతన వ్యాపార లాభము. యత్నకార్య సాఫల్యము. నూతన కలహములలోచిక్కుకొనుట జరుగును. బహుళమున పెద్దలతో పరిచయమేర్పడును. మార్గశిరమున యత్నీకృత కార్య మాలస్యముగ జరుగుట, వర్తకులకు యధోచితలాభము కలుగును. ఆరోగ్యమునకై ఔషధ సేవ తప్పదు. లాయర్లకు, డాక్టర్లకు మంచి రోజులు. వ్యవసాయదారులకు కొద్దిపాటి లాభ శాతము కనుబడును. బహుళమున అన్ని రంగముల యందు అనుకూల వాతావరణం ఏర్పడును. పౌషమాసమున. తల్లిదండ్రులతో అభిప్రాయభేదములు వచ్చు సూచనలు కలవు. వ్యవహారములందు గడ్డు పరిస్థితులు ఏర్పడును. క్రయ విక్రయములందు లాభ శాతము కనుపడదు. వివాహ ప్రయత్నములకు అడ్డు రాగల సూచనలున్నవి. కుటుంబములో కలహం వచ్చు సూచనలున్నవి. బహుళమున ఇంకను శ్రమ సూచనలున్నవి. మాఘ మాసమున డాక్టరులకు, లాయర్లకు కొంచెం సామాన్యముగ నుండును. కరెంటులో పనిచేయువారలకు, మిషనరీలో పనిచేయు వారలకు అభివృద్ధిగ నుండును. వర్తకులకు, వ్యవసాయదారులకు లాభ శాతము కనుపడును. బహుళములో శుక్లము వలె నుండును. ఫాల్గుణమున క్రయ విక్రయములందు సామాన్య లాభము. సాటివారిలో గౌరవము. యత్నీకృత కార్యసాఫల్యము. విద్యాగోష్ఠి. బంధు మిత్రులతో సంభాషణ ఫలించును. అన్ని పనుల యందు అభిముఖ్యము కనుపడును. డాక్టరులకు, ఫ్యాన్సీ వర్తకులకు తీరుబడి యుండదు. బహుళమున అన్నిట సౌఖ్యము కలుగును. ఈ రాశివారలకు 2-7-14-20, 27-31 తారీఖులు, ఆది, బుధ, శుక్రవారములు ప్రశస్తము. స్వాతివారలకు ఉగాది లగా 20-7-90కు గురుడు శుభుడు. వత్సరమంతయు శని. రాహు. కేతువులు శుభుడు- విశాఖవార్కి వత్సరమంతా గురుడు పాపి. వత్సరమంతయు శని, రాహుకేతువులు శుభులు. ఈ రాశి వారికి నవగ్ర స్తోత్రపారాయణ చేయుటచే మేలు కలుగును.



వృశ్చికం- సౌరగోచారము (వృశ్చికమాసములో పుట్టిన వారికి)

చాంద్రగోచారము (విశా 4 వ పా. అనూ 4 పా. జ్యేష్ఠ 4 పా.)

ఆదా 8, వ్యయ 14, రాజ 4, అవ 5

వత్సరాది ప్ర "ఆషాఢ బ ౹ 3 శుక్ర 20-7-90కు అష్టమమున గురుడు లోహమూర్తి. పూర్తి పాపక్రమకారి. తదాద్యావత్సరం భాగ్యమున గురుడు లోహమూర్తి అర్ధశుభుడు. వత్సరాది ప్ర. జ్యేష్ఠ బ ౹ 3 బుధ 20-6-90కు తృతీయమున శని రజతమూర్తి శుభుడు. తదాది మార్గశిర బ ౹ 3 శుక్ర 14-12-90కు వక్రించి ద్వితీయమున శని తామ్రమూర్తి పాపి. ఇబ్బందులకు కాచాచి. తదాద్యావత్సరం తృతీయమున శని సువర్ణమూర్తి సంపూర్ణ శుభుడు. ఈ వత్సరమంతయు రాహు కేతువులు 3-9 రాసుల యందు లోహమూర్తులు. సామాన్య పాపులు. వేధగోచారముచే వత్సరమంతయు గురుడు పాపి. వత్సరాది ప్ర 6-8-90కు తిర్గి 8-11-90 లగా 14-3-91కు శని పాపి. 6-10-90ల ఆ వత్సరం రాహువు పాపి. వత్సరమంతా కేతువు శుభుడు. ఇట్లు సమాలోచన చేయగా శుభకార్య ప్రయత్నములు నెఱవెరుటకై పరుల ప్రాపకం మంచిది. వ్యవసాయములో వెనుక ముందులు చూచుకొని ముందుకు పోవుట మేలు. రాజకీయ నాయకులు, డాక్టరులు కృషికి నుత్సాహమునకు తగిన ప్రతిఫలం పొందుటకై అర్హులు సామదురు. ఆరోగ్యముపట్ల తగిన జాగ్రత్త యవసరం. చైత్రము శుభకార్య ప్రయత్నములు సిద్ధించగలవు. శత్రు జయం. అనారోగ్యమునకై ఔషధ సేవ తప్పదు. క్రయ విక్రయములందు వ్యాపారస్థులకు నూతన పేచీలు వచ్చినను తమంతట తామే తగ్గు పరిస్థితులు ఏర్పడును. రాజకీయముల యందు తారుమారయ్యే సూచనలు కలవు. పలుకుబడి తగ్గును. ఇనుప వర్తకులకు మంచి లాభము కలదు. వెండి,బంగార వ్యాపారులకు మందముగనుండును. బహుళమున శుక్లమువలె నుండును. వైశాఖమున రాజకీయ వ్యవహారముల యందు జయం. వ్యవహారపు చిక్కులు కలుగును. యత్నకార్య సాఫల్యము. దైవభక్తి, స్త్రీ సౌఖ్యము. దూర ప్రాంతమునకు బదిలీలు కలుగును. అపూర్వ దేవతా దర్శనము. వ్యవసాయదారులకు అనుకూల పరిణామం కలదు. విచిత్ర వస్తు ప్రాప్తి. సద్గ్రంథ పఠనము- దైవ చింతన కలుగును. బహుళమున ఆరోగ్య భంగమగును. ఔషధ సేవచే అనుకూలమగును. జ్యేష్ఠమున గౌరవ భంగము. పెద్దలతో పేచీలు. యత్నీకృత కార్యమునందు మాంద్యము. వాహనాదుల నుండి పతనము. ధన వ్యయం, దురాలోచన కలుగును. నీచజన సాహ చర్యము వలన నూతన పేచీలు రాగలవు. బంధువులలో చిన్న చూపు చూచెదరు. చోర భయం కలుగును. దూర ప్రయణములు శ్రమకరముగా నుండును. బహుళములో ఉత్తరార్థమున శ్రమగ నుండును. ఆషాఢమున రాజకీయ వ్యవహారములందు వ్యతిరేకత. మనో దౌర్బల్యము. క్రయ విక్రయములందు మాంద్యము. బంధు మిత్రులతో మనస్పర్థలు. సంగీత సాహిత్యములందు విముఖత కల్గును. డాక్టరులకు, లాయర్లకు ఇది పరీక్షా సమయము. వ్యవసాయదారులకు ధన వ్యయము. నీచులతో కలహము ప్రాప్తించును. బహుళమున కొంతలో కొంత మెరుగనిపించును. శ్రావణమున మందముగా వివాహ ప్రయత్నములు సాగుట, కొద్దిపాటి ఆరోగ్యము మెరుగగుట సంభవించును. అధికారుల మన్నన కల్గును.

ప్రయత్నములు ఫలించును. వ్యవహారములు కొద్దిగా అనుకూల పరిణామం కల్గును. క్రయ విక్రయములందు లాభము కల్గును. బంధు గౌరవము. సాటివారితో మన్నన కల్గును. ప్రయాణములలో కార్యసిద్ధియగును. బహుళములో శుక్లము వలె నుండును. భాద్రపదమున అన్నిరంగముల యందు కార్యసాఫల్యత కలుగును. కుటుంబ సౌఖ్యము కలుగును. వాహన ప్రాప్తి. రాజకీయములందు జయం. విచిత్ర వస్తు ప్రాప్తి. నీలానాల కొరకు ధన వ్యయం. డాక్టరులకు, లాయర్లకు విశేషధన ప్రాప్తి. వెండి బంగార వర్తకులకు మాంద్యమేర్పడును. దూర ప్రయాణముల యందు కొద్ది లాభము కలదు. బహుళమున అన్నిరంగముల యందు శ్రమ కనుపడును. ఆశ్వయుజమున తల్లితండ్రుల యందు భక్తి, సంగీత సాహిత్యముల సభలలో పేరు సంపాదించుట కల్గును. స్త్రీ సౌఖ్యము. సంతానము వలన సౌఖ్యము. ఉద్యోగులకు ప్రమోషనులు. వ్యవసాయదారులకు మంచి పంట. అనుకొకుండగ శుభకార్య ప్రయత్నములు సిద్ధించును. డాక్టరులకు, కరెంటులో పని చేయువారలకు మంచి అభివృద్ధి కనుబడును. బహుళమున ఇతోధికముగ బాగుగ నుండును. కార్తీకమున రాజకీయములందు చిక్కులు. వర్తకమునందు మాంద్యము. వ్యవసాయమునందు ఖర్చులు మెండు. డాక్టరులకు, లాయర్లకును సామాన్యముగ నుండును. అధికారుల ఆగ్రహమునకు ఉద్యోగులు గురియగునట్లు సూచించుచున్నది. ఒడిలీలు కోరకుండుట మేలుగా నుండును. బహుళమున అన్నిరంగముల యందు అనుకూల పరిణామం కల్గును. మార్గశిరమున వ్యవసాయదారులకు అధిక శాతం మిగులును. ఉద్యోగస్థులకు మంచిగ నుండును. అనుకున్న చోట్ల బదిలీలు కాగలవు. అధికారుల మన్ననకు పాత్రులు కాగలరు. శాస్త్ర మర్యాదలను పాటించెదరు. కుటుంబ సౌఖ్యము. పెద్దల యందు భక్తి. సాటివారిలో గౌరవము పొందగలరు. బంగారపు వర్తకులకు, ఇనుప వర్తకులకు మంచి గిరాకీగా నుండును. పౌషమున మనోదౌర్బల్యము భయసందేహములు కలుగును. యత్నీకృత కార్యమాంద్య మేర్పడును. డాక్టరులకు- వర్తకులకు సామాన్యపు రోజులు. వ్యవసాయదారులకు అధిక శాతం పంట కనుపడును. అపూర్వ దేవతా దర్శనము. విలాస వినోదములకు ధన వ్యయం అగును. బహుళమున విద్యాగోష్ఠుల యందు మన్నన తక్కువగా నుండును. మాఘమున అన్నిరంగముల యందు అనుకూలత ఏర్పడును. తల్లిదండ్రుల సేవ లభించును. మనోధైర్య మేర్పడును. అతి సులువుగ శుభకార్యముల నెరవేర్తురు. ఇనుప వర్తకులకు, మెపినీయులకు అభివృద్ధి కలదు. వ్యవసాయమున ధనలాభముకలదు. బహుళమున యధోచితముగ నుండును. ఫాల్గుణమున శత్రు జయము. మనోభీష్ట సిద్ధి కలుగును. సద్గ్రంథ పఠనము వినోద కార్యములలో పాల్గొనుట. శుభకార్య పరంపర. కొద్దిపాటి శ్రమ అలసట కల్గును. కొంచెం అనారోగ్యము కలుగును. దైవసహాయముతో ఆరోగ్యము కలుగును. బహుళమున శుక్లము వలె నుండును. ఈ రాశి వారికి 3-8-15-20-28 తారీఖులు సోమ, గురు, శనివారములు ప్రశస్తం. అనూరాధ వారికి 15-10-90 లగా 15-1-91కు గురుడు శుభుడు. వత్సరమంతా శనిరాహువులు శుభులు. వత్సరాది లగా 2-6-90కు కేతువు పాపి. జ్యేష్ఠ వారలకు 4-8-90 లగా 15-10-90కు తిరిగి 15-1-91 లగా ఆ వత్సరం గురుడు శుభుడు. 20-6-90 లగా 14-12-90కు శని పాపి. వత్సరమంతా రాహువు శుభుడు. 20-6-90లగా 8-2-91కి కేతువు పాపి. సుందరకాండ పారాయణ ప్రశస్తం.



ధనుస్సు- (సౌరగోచారము (ధనుర్మాసములో పుట్టిన వారికి)

చాంద్రగోచారము (మూల 4 పా. పూ షా 4 పా. ఉషా 1 పా.)

ఆదా, 11, వ్యయ, 5 రాజ,7అవ 5

వత్సరాది ప్ర "ఆషాఢ బ ౹ 3 శుక్ర 20-7-90కు సప్తమమున గురుడు తామ్రమూర్తి. అర్ధ శుభుడు. తదాద్యా వత్సరం అష్టమమున గురుడు తామ్రమూర్తి. పాపి క్రమకారి. వత్సరాది ప్ర. జ్యేష్ఠ బ ౹ 3 బుధ 20-6-90 కు ద్వితీయమున శని సువర్ణమూర్తి. అర్ధ శుభుడు. తదాది మార్గశిర బ ౹ 3 శుక్ర 14-12-90 కు వక్రించి జన్మమున సువర్ణమూర్తి. అర్ధ శుభుడు. తదాద్యా వత్సరం ద్వితీయమున శని లోహమూర్తి, పూర్తి పాపి క్రమకారి. ఈ వత్సరమంతయు రాహు కేతువులు 2-8 రాసులయందు తామ్రమూర్తులు. పాపులు. వేధ గోచారముచే వత్సరమంతా గురుడు పాపి. వత్సరమంతయు శని రాహు, కేతువులు శుభులు. ఇట్లు పర్యాలోచన చేయగా మంగళ కార్య ప్రయత్నములు నెరవేరినట్లు కనబడుచుండును. ఆరోగ్యము మధ్యమముగా నుండి ఔషధ సేవకై వ్యయ ప్రయాసలు కలుగుచుండును. వ్యవసాయదారులకు రెండు పంటలలోను శ్రమ మిగులును. తలవని తలంపుగా కొత్త పేచీలు, నీలాపనిందలు వచ్చి పడుచుండును. చైత్రమున అనారోగ్యమునకై ఔషధ సేవ

కుటుంబమున కలతలు వచ్చును. రాజకీయములందు శ్రమ దమాదులు తప్పవు. అధికార్ల ఆగ్రహమునకు గురి కాక తప్పదు. వ్యవసాయదారులకు అనుకున్న అంచనా ప్రకారం లాభము చేకూరదు. డాక్టరులకు, లాయర్లకు, వర్తకులకు యథోచితముగ నుండును. బహుళమున అనుకూల పరిస్థితు లేర్పడును. వైశాఖమున అన్ని రంగములయందు సుముఖత ఏర్పడును. ఆరోగ్యము కుదుటపడును. యింజనీర్లకు, ఉద్యోగస్థులకు మంచి చోట్లకు బదిలీలు అగును. ప్రమోషనులు వచ్చును. క్రయ విక్రయములయందు వర్తకులు లాభమును పొందగలరు. దారా పుత్రాదులతో సంతోషముగ నుండగలరు. వాహనప్రాప్తి. బంధు మిత్ర సందర్శన. అపూర్వ దేవతా దర్శనము కల్గును. బహుళమున కొంచెము క్లిష్టతగ నుండును. జ్యేష్ఠమున వ్యవహారములందు నెమ్మోన్నతములు. వ్యవసాయ రంగమున అధిక ఖర్చులు. వర్తకమున పెట్టుబడికి తేలకుండుట. డాక్టరులకు, లాయర్లకు కొంచెమే ప్రాక్టీసునందు లాభము వచ్చుట. నీచ జన సహవాసమువలన ధన వ్యయం. మనస్తాపము. అన్ని కార్యములు ఆలస్యముగ సిద్ధించుట జరుగును. సంగీత సాహిత్య వినోదములందు విరక్తిగ నుండును. బహుళమున కొంచెమనుకూల పరిస్థితు లేర్పడును. ఆషాఢమున సోదరులతో మనస్పర్థలు. తల్లి దండ్రులయందు అదరాభిమానములు సన్నగిల్లుట. వ్యవసాయమునం దధిక ఖర్చు. రాజకీయములయందు తిరుగువారికి పలుకుబడి సామాన్యముగ నుండును. డాక్టరులకు అనుకూలమైన రోజులు. లాయర్లకు సామాన్యముగ నుండును. కలప వర్తకులకు, రంగుల వర్తకులకు బేరం మందకొడిగ నుండును. బహుళమున ఇంజనీర్లకు, ఉద్యోగస్థులకు అభివృద్ధిగ నుండును. శ్రావణమున ఆరోగ్య భంగము కలిగినను ఔషధ సేవ ఆరోగ్యము మేలగును. స్త్రీ పురుషు లన్య సంపర్కముకై తహతహలాడుదురు. దారాపుత్రాదులకు ఆరోగ్యమునకై ప్రాకులాడుదురు. ఉద్యోగస్థులకు అధికారుల ఆదరాభిమానములు కల్గును. వర్తకులకు, వ్యవసాయదారులకు అధికశాతం మిగులును. యింజనీరింగులో పని చేయు వారలకు జీతముకంటె ఇతర రాబడులు ఎక్కువ యగును. బంగారు వెండి వస్తువులకు ఆదాయాభివృద్ధిగ నుండును. బహుళమున కొన్ని రంగములవార్కి ఒడిదుడుకుగా నుండును. భాద్రపదమున క్రయ విక్రయములందు లాభము. యత్న కార్య సాఫల్యము.

విద్యా వినోదములలో ఆనందము. సంగీతము పాడువార్కి గౌరవములు హెచ్చును. బంధుమిత్రులతో సరస సల్లాపములు. సద్గ్రంథ పఠనము. బహుళమున గౌరవము. దైవచింతన సద్భోష్ఠితో సుఖముగనుందురు. ఆశ్వయుజమున అధికలాభము. అన్ని రంగములయందు జయము. విద్యా వినోద గోష్ఠులలో పారితోషికములు, బిరుదులను పొందుదురు. ఉపాధ్యాయులకు ప్రభుత్వముతో అభిప్రాయభేదములు రాగలవు. డాక్టరులకు, లాయరులకు అధిక ధనార్జనకు సమయమిది. బహుళంలో ప్యాన్సీ వర్తకులకు అధికాదాయమువచ్చును. కార్తీకమాసమున తల్లిదండ్రులయందు గౌరవాదరములు హెచ్చును. ఆరోగ్యము బాగుపడును.

వెండిబంగారపు వర్తకులకు మంచి లాభం చేకూరును. సాటివారిలో గౌరవము పొందగలరు. రాజకీయములయందు జయము కల్గును. వర్తకులకు అధికశాతం. మిగులును వ్యవసాయదారులకు అధికలాభముకలదు. బహులమున అనేక రంగములయందు జయము కల్గును- మార్గశిరమున అన్నిరంగములయందు శ్రమ ఎక్కువగనుండును. రాజకీయములయందు నెమ్మోన్నత పరిస్థితులుగనుండును. వర్తకులు ద్రవ్యం తేలక తికమకలు పడుదురు. వ్యవసాయదారులకు పంట సామాన్యముగనుండును.

కుటుంబపేచీలు సమసిపోయి సౌఖ్యముగనుండును. డాక్టరులకు, లాయర్లలకు అంతంతగానే యుండును. బహులమున వర్తకులకు లాభశాతముగనుండును. పౌషమున ఆరోగ్యము కుదుటపడును. ఆర్థికమాంద్య మేర్పడును. సోదరులతో వివాదమేర్పడును. తల్లిదండ్రులయందు ప్రీతి ఎక్కువగాను, దారాపుత్రాదులతో సుహృద్భావము తగ్గును. వ్యవసాయదారులకు మంచి పంట పండును. బహులంలో వర్తకులకు అధికలాభం కల్గును- మాఘమాసమున శుభాశుభమిశ్రమముగనుండును- మానసికాందోళన తగ్గును. రాజకీయ కోర్టు

వ్యవహారములందు క్లిష్ట పరిస్థితులు ఏర్పడును. ఉద్యోగస్థులకు దూరపు బదిలీలు అగును. బహులమున జాయింటు వర్తకులు విడిపోవుట సంభవించును. ఫాల్గునమున బహుజన ఆదరాభిమానములను చూరకొనెదరు. వర్తకులు, వ్యవసాయదార్లు అధికలాభములను పొందెదరు. కోర్టు వ్యవహారములయందు సుముఖత కనుబడును. ఉద్యోగులకు ప్రమోషనులు రాగలవు. బహుళమున కొద్దిపాటి శ్రమకల్గును. ఈ రాశివారికి 4-9-16-21-29 తేదీలు ఆది, మంగళ, శుక్రవారములు ప్రశస్తము. మూలవారికి 5-6-90 లగా 4-8-90 వరకు గురుడు శుభుడు. ఉగాది లగా 20-6-90కు తిర్గి 14-12-90 లగా ఆ వత్సరం శనిపాపి, వత్సరమంతా రాహువు పాపి. 8-2-91 లగా ఆ వత్సరం కేతువు పాపి, పూర్వాషాఢ వారికి ఉగాదిలగా 5-6-90కు గురుడు శుభుడు. వత్సరమంతా శని రాహు, కేతువులు శుభులు- గురునకు జపం. లలితా సహస్రనామ పారాయణ శ్రేష్ఠము.



మకరం - సౌరగోచారము (మకర మాసములో పుట్టిన వారికి)


చాంద్రగోచారము (ఉషా 2-3-4 పా. శ్రవ 4 పా. ధని 1-2 పా.)

ఆదా 14, వ్యయ 14, రాజ 3, అవ 1

వత్సరాది ప్ర "ఆషాఢ బ ౧౩ శుక్ర 20-7-90కు అరింట గురుడు సువర్ణమూర్తి. అర్థ శుభుడు. తదాద్యా వత్సరం సప్తమమున గురుడు సువర్ణమూర్తి. పూర్తి శుభుడు. వత్సరాది ప్ర. జ్యేష్ఠ బ ౧౩ బుధ 20-6-90 కు జన్మమున శని లోహమూర్తి పూర్తి పాపి. తదాది మార్గశిర బ ౧౩ శుక్ర 14-12-90 కు వక్రించి ద్వాదశమున శని రజతమూర్తి సామాన్యుడు. తదాద్యా వత్సరం జన్మమున శని సువర్ణమూర్తి అర్థశుభుడు. ఈ వత్సరమంతయు 1-7 రాసులయందు రాహు కేతువులు సువర్ణమూర్తులు అర్థ శుభులు. వేధ గోచారముచే వత్సరమంతయు గురుడు పాపి. 14-3-91 లగా ఆ వత్సరం శని పాపి. ఉగాది లగా 6-10-91కు రాహువు పాపి. వత్సరమంతయు కేతువు శుభుడు. ఇట్లు విచారణ చేయగా వీరికి వ్యయ ప్రయాసలున్నను లాభసాటిగా నుండును. మధ్య మధ్య కార్యవిలంబనమున్నను పరుల ప్రాపుతో పరి సమాప్తమగును. పైరులు కంటెతో లకలిలాభము కనపించును. మార్కెట్ ఛాన్సు విద్యార్థులకు లాభసాటిగా నుండును. ప్రయత్నాను సారముగ పలుకుబడిని పొందగలరు. చైత్రమున ఆరోగ్యమునకు భంగము. మనోవేదన. అధికారుల ఆగ్రహము కలిగినను రాజకీయములను చాతుర్యముతో సమర్థించ గలరు. డాక్టరులకు, లాయర్లకు కొద్దిపాటి శ్రమ రోజులు. వర్తకులకు, వ్యవసాయదారులకు కొద్దిగ లాభము కనుబడును. బహులమున అన్ని రంగముల యందు మంచి కదలికగ నుండును. వైశాఖమున ఆర్థిక ఇబ్బందిగ నున్నను శుభ కార్యములు కలసి రాగలవు. యింజనీర్లకు, కరంటులో పనిచేయు వారలకు అభివృద్ధిగ నుండును. వ్యవసాయదారులకు కొద్దిపాటి లాభము కనుపడును. వర్తకులలో జాయింటు దారులకు పేచీలు రాగల సూచనలున్నవి. బహులమున బంధు దర్శనం అపూర్వార్థ యాత్ర సంభవించును. జ్యేష్ఠమున రాజకీయములందు జయం. భూసంపాదన, గృహ నిర్మాణ ప్రయత్నములు కొనసాగుట, శుభములలో పాల్గొనుట లటస్థించును. వర్తకులకు, వ్యవసాయదారులకు అధికశాతం మిగులును. డాక్టరులకు, లాయర్లకు గొప్ప పేరు రావచ్చును. కోర్టు వ్యవహారములు సుముఖముగ నుండును. బహులమున అన్ని రంగముల యందును అనుకూల మార్పు కలుగును. ఆషాఢమున బంధు మిత్రులతో వాగ్వాదన. కుటుంబమునందు మనోవైకల్యత, కోర్టు వ్యవహారములందు హెచ్చు తగ్గులు. కొద్దిపాటి పేచులుగ నున్నను వ్యవహారపు చిక్కులు కొంచెం సడలును. యత్న కార్య సాఫల్యము మందముగా సాగును. దూర దేశ ప్రయాణములు లాభదాయకముగ నుండవు. వ్యవసాయమున కొద్దిపాటి లాభము కలదు. డాక్టరులకు, ఉద్యోగులకుశ్రమ రోజులు. బహులములో శుక్లమువలెనె యుండును. శ్రావణమున తల్లి దండ్రులకు అనారోగ్యము. సాంసారిక చిక్కులు. ఇంట బయటను పేచులు. దూరదేశ ప్రయాణముల వలన మనోవైకల్యం త్రిపుట కలుగును. అయినను ఆర్థిక లోపముండదు. కలప వర్తకులకు, రంగుల వర్తకులకు బిజినెస్ బాగుండును. బహుళమున శుభ కార్య ప్రయత్నము కొనసాగును. గౌరవము వృద్ధియగును.

సీమాంతర ప్రయాణములు కొనసాగ గలవు. భాద్రపదమున సంతానమునకు అనారోగ్యమువే మనః ప్రమిత ముండదు. వర్తకమునందు మంచి ఆదా కనుపడు చున్నది. పెద్దల అనుగ్రహము వలన కార్య సిద్ధి యగును. ఉద్యోగులకు పైఅధికారుల మన్నన, క్రింది వారితో మాట చరాయింపుగ నుండును. డాక్టరులకు, లాయర్లకు సామాన్యముగ నుండును. విచిత్ర వస్తు సంపాదన, బంధు మిత్ర సందర్శనము కలుగును. బహులంలో సంగీత సభల యందు గోష్ఠి జరుగును. ఆశ్వయుజమున ప్రస్తుము పుష్కలముగ చేతియందుండును. వినోద, విలాస, సరసములకైద్రవ్యము అధికముగ ఖర్చగును. కోర్టు వ్యవహారములయందు అనుకూల పరిస్థితులు ఏర్పడును. వర్తకమునందు, వ్యవసాయమునందు శ్రమయె మిగులును. వెండి బంగారపు వర్తకులకు అసలుకంటె లాభశాతము ఎక్కువ. బహులంలో వాహన ప్రాప్తి. యత్న కార్య సాఫల్యముగ నుండును. కార్తీకమున అభివృద్ధి కార్యక్రమములు కొనసాగును. సాటి వారిలో గౌరవము. సినీమా రంగములో పనిచేయు వారల కధిక మన్ననలు కలవు. ఉద్యోగులకు ప్రమోషనుల మీద దూర ప్రాంతమునకు బదిలీలు కాగలవు. రాజకీయముల యందు సంచరించువారికి ప్రజా మన్ననలు కలుగును. బహుళమున అనుకోని ఆగచాట్లు వచ్చుటకు సావకాశము కలదు. మార్గశిరమున క్రయ విక్రయములందు లాభము. నూతనాలంకరణ సంపాదన. పసు పాడి సమృద్ధిగ నుండును. మృష్టాన్నభోజనం, బంధు మిత్రుల రాక, విద్యా వినోదములలో గౌరవము కలుగును. వర్తక, వ్యవసాయముల యందు లాభసాటిగ నుండును. బహుళమున శుక్లము వలె నుండును. పౌషమున ఊహించని ఆర్థిక ఇబ్బందులు. దూర ప్రయాణములలో శ్రమయే తప్ప ధన లాభము తక్కువ. వర్తకులకు ఒడిదుడుకుగ నుండును. రాజకీయములలో ప్రజాదరణ సన్నగిల్లును.

బహుళముళో అనుకూల వాతావరణ మేర్పడును. మాఘమున సర్వదా ధనముననై ప్రయత్నము. ఆరోగ్యాభివృద్ధికై ఔషధ సేవ. ఇంజనీర్లకు పై అధికారులతో పేచీ వచ్చు చాలా గందరగోళ మయినను యధాప్రకారముగ నుందురు. బహుళమున ఆదరము, గౌరవము హెచ్చును. ఫాల్గునమున వర్తకులకు, వ్యవసాయదారులకు, ఉద్యోగులకు ధనాభివృద్ధి నుండును. డాక్టరులకు, లాయర్లకు యధా ప్రకారముగను దూర ప్రయాణములు కొలది లాభముగ నుండును. బహుళము శుక్లమువలె నుండును. ఈ రాశి వారికి 5-10-17-22-30 తేదీలు సోమ, బుధ శనివారములు ప్రశస్తములు. ఉత్తరాషాఢ వారికి వత్సరమంతయు గురుడు పాపి. వత్సరమంతయు శని రాహు కేతువులు శుభులు. శ్రవణం వారికి వత్సరమంతా గురుడు పాపి. ఉగాది లగా 20-6-90కు తిర్గి14-12-90 లగా ఆ వత్సరం శని పాపి. వత్సరమంతా రాహువు పాపి. వత్సర మంతయు కేతువు శుభుడు. ధనిష్ఠ వారలకు 20-7-90 లగా ఆ వత్సరం గురుడు శుభుడు. 14-3-91 లగా ఆ వత్సరం శని పాపి. ఉగాది లగా 6-10-90కు రాహువు పాపి. వత్సరమంతయు కేతువు శుభుడు. ఈ రాశివారు గురు, శని, రాహువులకు జపములు, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ ప్రశస్తం.




కుంభము శౌర గోచారము (కుంభ మాసములో పుట్టినవారికి)

చాంద్ర గోచారము (ధని 3, 4 పా. శత 4 పా. పూ.భా 1-2-3 పా)

ఆదా 14, వ్యయ 14, రాజ 6, అవ 1

